ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -226 | పేజీలు - 12 వెల - 03/- | బుధవారం 26 నవంబర్ 2025

# ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతికి చిహ్నం

**రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి**

**ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం**

**ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి**

**అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ**







**అయోధ్య, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): :** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మిగతా2లో...



## రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

**● రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు**

**● అధికారులతో సమీక్షలో చంద్రబాబు నిర్ణయం**



**అమరావతి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు మిగతా2లో...

## ఇలాంటి కంటెంట్ వద్దు

**వైఎస్ జగన్‌పై వివాదాస్పద పోస్టుపై స్పందించిన లోకేశ్**

వ్యక్తిగత దాడులు వద్దంటూ టీడీపీ శ్రేణులకు హితవు

రాజకీయాల్లో హుందాతనం, గౌరవం పాటించాలని పిలుపు

అలాంటి కంటెంట్‌ను ఎవరూ ప్రోత్సహించవద్దని స్పష్టమైన సూచన



## మన నాగరికత భారతదేశానికి పునాది

**● మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం ● అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్**



**అమరావతి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం మిగతా2లో...

## 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

**- ఉగాదిలోగా మరో అయిదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం**

**- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**



**అమరావతి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్లు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం మిగతా2లో...

## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

**మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు**

**కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం**

**అమరావతి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందిమిగతా2లో...





## పోలీస్ కస్టడీకి జోగి రమేశ్

**- నేటి నుంచి నాలుగురోజులు విచారణ**

**విజయవాడ, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): :**నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతితో మిగతా2లో...


## మోగిన స్థానిక ఎన్నికల నగారా


**● మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ**

**● డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్**

**● అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి**






**హైదరాబాద్, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటలమిగతా2లో...

## చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

**- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి**

**- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ**



**హైదరాబాద్, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): :** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల- గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు మిగతా2లో...

# ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతికి చిహ్నం

(మొదటి పేజీ తరువాయి)

ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతు ందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నాం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# పోలీస్ కస్టడీకి జోగి రమేశ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనను విచారించనున్నారు. ఈ మేరకు నేటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైసీపీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

**● రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**



**అమరావతి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫాస్టక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు



**విజయవాడ, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రి కి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళ్లు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్ కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

# వైకుంఠం ఏకాదశి దర్శనాలు

**● డిసెంబర్ 30 నుంచి 8 వరకు దర్శన భాగ్యం**

**తిరుమల, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** వైకుఠం ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వారా దర్శనాలు కల్పించనున్నట్లు టిటిడి వెల్లడించింది. మొదటి మూడ్రోజులు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా, ఆ తర్వాత ఏడు రోజులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా సర్వదర్శనాలు ఉంటాయని పేర్కొంది. ఈ క్రమంలో తొలి మూడ్రోజులు ఎస్ఈడీ, శ్రీవాణి దర్శనాలు రద్దు చేయనున్నట్లు తెలిపింది. ప్రోటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. వైకుంఠ ద్వార దర్శన రోజులైన డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. మొదటి మూడు రోజుల వైకుంఠ ద్వారా దర్శనాలకు నవంబర్ 27న ఉదయం 10 గంటల నుండి డిసెంబర్ 1న సాయంత్రం 5 గంటల వరకు తితిదే వెబ్‌సైట్ , తితిదే యాప్, వాట్సాప్‌లో ఏపీ గవర్నమెంట్ బాట్‌లో తితిదే ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు వెల్లడిస్తారు.

# రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయిం చారు. కర్నూ లు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# మన నాగరికత భారతదేశానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నా మని మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు. 8 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్ధసారథి వెల్లడించారు.

## ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో జాతీయ స్థాయి

**అమరావతి,నవంబర్25ఆంధ్ర ప్రగతి :**'ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో ఏపీలో జాతీయ స్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, లోగోను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారి జాతీయ స్థాయి ఉద్భవ్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో పోటీలు వైభవంగా నిర్వహిస్తున్నాం. 22 రాష్ట్రాల నుంచి 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. కేఎల్ యూనివర్సిటీలో 12 వేదికలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తాం అని సంధ్యారాణి తెలిపారు.

# ఇలాంటి కంటెంట్ వద్దు

## వైఎస్ జగన్‌పై వివాదాస్పద పోస్టుపై స్పందించిన లోకేశ్

## వ్యక్తిగత దాడులు వద్దంటూ టీడీపీ శ్రేణులకు హితవు

**నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**

రాజకీయాల్లో హుందాతనం పాటించాలని, వ్యక్తిగత దాడులకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. వైసీపీ అధినేత జగన్‌ను కించపరిచేలా ఉన్న ఓ సోషల్ మీడియా పోస్టుపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎక్స్ వేదికగా ఓ టీడీపీ అభిమాని పోస్ట్ చేసిన వీడియోలో... ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నడుచుకుంటూ వెళుతుండగా.. జగన్ రోడ్డు పక్కన కూర్చుని ఓ ప్లకార్డు ప్రదర్శిస్తుండడడం చూడొచ్చు. ఆ ప్లకార్డుపై “నాకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వండి” అని రాసి ఉంది. ఈ పోస్టు వైరల్ కావడంతో లోకేశ్ స్పందించారు.“నా ప్రియమైన టీడీపీ కుటుంబానికి.. ఇలాంటి కంటెంట్ వెనుక ఉన్న భావోద్వేగాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ, వ్యక్తిగత దాడులు ఎప్పటికీ మంచివి కావు. మేం రాజకీయ ప్రత్యర్థులం కావచ్చు, కానీ మన చర్యలు గౌరవప్రదంగా ఉండాలి” అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.“మన మద్దతుదారులతో సహా ప్రతి ఒక్కరూ ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని నేను అభ్యర్థిస్తున్నాను. విభేదాలు ఉన్నప్పటికీ హుందాతనాన్ని పాటిద్దాం. ఆంధ్రప్రదేశ్‌ను బలోపేతం చేసే నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి సారిద్దాం” అని ఆయన కోరారు. రాజకీయ ప్రత్యర్థులపై అనవసరమైన ట్రోలింగ్‌కు స్వస్తి పలకాలని ఆయన పరోక్షంగా సూచించారు.

# స్కూల్ గేమ్స్ జిల్లా జట్టుకు విద్యార్థులు ఎంపిక



**అనంతపురం క్రీడలు, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో పలువురు విద్యార్థులు ప్రతిభ కనపరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అనంతపురంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఈనెల 24న అండర్ 17 బాలికల క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో జిల్లా నలమూలల నుండి వివిధ పాఠశాలల నుండి బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్తెలిపారు. చియ్యేడు ఉన్నత పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న టి.శ్రావణి, మెయిన్ టీంలో ఈ.మంజుల 9 వ తరగతి స్టాండ్ బై గా ఎంపిక అయిందని ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్, పిడి వేణుగోపాల్ తెలియజేశారు. అందులో భాగంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు డిసెంబర్ 15 నుండి 17 వరకు విజయవాడలో జరుగుతాయని వారు తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల చియ్యేడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పాణ్యంలో ఎలక్టర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ - అర్బన్ వార్డుల్లో నమోదు శాతం తక్కువ**

**-బూత్ లెవల్ అధికారులకు ఇంటింటికీ వెళ్లి నమోదు పూర్తి చేసేలా ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)** పాణ్యం నియోజకవర్గంలో ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎన్నికల అధికారి / జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణతో పాటు ఫామ్%-%6, 7, 8లకు సంబంధించిన నివేదికలను పూర్తిచేసి ఎన్నికల సంఘానికి పంపినట్లు తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న ఎలక్టర్ల మ్యాపింగ్ కార్యక్రమంలో పాణ్యం అర్బన్ వార్డుల్లో నమోదు శాతం తక్కువగా ఉండడంతో, బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఏ ఇంటింటికీ వెళ్లి నమోదు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, టిడిపి తరఫున నాగేశ్వర్ రెడ్డి, సిపిఎం తరఫున రామకృష్ణ, బిజెపి తరఫున రామ్మోహన్ రెడ్డి, జనసేన తరఫున బి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ పాఠశాలలో వారసత్వ సంపదపై అవగాహన సదస్సు.



**గుత్తి నవంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో చివరి రోజు ముగింపు సందర్భంగా గుత్తి పట్టణం లోని ప్రసిద్ధ మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ హైస్కూల్ లో వారసత్వ సంపదపై అవగాహన సదస్సు నిర్వహించిన సమితి సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్. పట్టణం లోని పురాతన కట్టడం బ్రిటీష్ వారి ప్రస్థానం కొనసాగిన మాల్టస్ స్మిత్ హైస్కూల్ లో ఎం.ఎస్ కాలేజీ ప్రిన్సిపాల్ మనీష్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పూర్వ విద్యార్థి, హైస్కూల్ అభివృద్ధి కమిటీ కో- ఆప్టెడ్ మెంబెర్, గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ మెంబెర్, మరియు గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా విజయ భాస్కర్ విద్యార్థులకు వాసత్వ సంపదపై అవగాహన కల్పించడం జరిగింది. దేశం లోని పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యతను ప్రతి భారతీయుడు తీసుకోవాలని, గుత్తి కోట సంరక్షణకు, ఈ ప్రాంతం లో దేవాలయాలలో, కోటలలో గుప్త నిధుల వేటను అరికట్టే ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి, వారసత్వ సంపదను కాపాడే బాధ్యత ఈ ప్రాంతం లోని యువత చేపట్టాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ పీ.ఈ.టి.పుష్ప రాజ్, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరటి రైతులను ఆదుకోండి

**కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షోభంలో వ్యవసాయం**

**ఏ పంటకూ గిట్టుబాటు ధర లేని దయనీయం**

**విత్తనం నుంచి విక్రయం వరకు అన్నింట్లోనూ విఫలం**

**ప్రభుత్వం తక్షణం పంటలు కొనుగోలు చేయాలి**

**లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుటే నిరసన తెలియజేస్తాం**

**కలెక్టర్ ఆనంద్‌తో వైఎస్ఆర్‌సీపీ నేతల స్పష్టీకరణ**



**అనంతపురం వ్యవసాయం, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అరటి రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ఎదుటే రైతులు ఉత్పత్తి చేసిన పంటలను ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల, కళ్యాణదుర్గం, ఉరవకొండ సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, పలువురు రైతులు కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతాంగం పడుతున్న కష్టాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు ఖరీఫ్ సీజన్లు, ఒక రబీ సీజన్ ముగిసిందని గుర్తు చేశారు. ఏ సీజన్‌లోనూ ప్రభుత్వం రైతులను ఆదుకున్న దాఖలా లేదన్నారు. ప్రస్తుతం అరటి రైతులు గిట్టుబాటు ధర లేక పంటను తోటలను వదిలేస్తున్నారని, పశువులకు మేతగా వేస్తున్నారని చెప్పారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో అరటి సాగయితే 8 లక్షల టన్నుల వరకు దిగుబడి వచ్చేదని తెలిపారు. అరటి కోతలు ప్రారంభం అయినా ఎక్కడా గిట్టుబాటు ధర లేదని చెప్పారు. టన్ను రూ.1000 నుంచి రూ.2000 ఉంటే రైతులు బతికేదెలా అని ప్రశ్నించారు. డిసెంబర్‌లో మళ్లీ అరటి కోతలు ప్రారంభం అవుతాయని, తక్షణం ప్రభుత్వమే అరటి పంటను కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం తప్పితే ఇక్కడి రైతులకు కలిగిన ప్రయోజనం శూన్యమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రత్యేకంగా కిసాన్ రైళ్లను నడిపిన విషయాన్ని కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు, మూడు రోజుల్లో స్పందించకపోతే అరటి పంటను కలెక్టరేట్ వద్ద ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న, సజ్జ, పత్తి తదితర పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.2100 ఉంటే రూ.1500కు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా పప్పుశనగ విత్తనం పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేని దుస్థితి జిల్లాలో నెలకొందని కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాకు కేటాయించిన విత్తనంలో సగం కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇన్‌పుట్



సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించడంలోనూ విఫలమైందన్నారు. సుమారు రూ.230 కోట్ల వరకు ఇన్‌సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందాల్సి ఉందని తెలిపారు. తక్షణం రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రైతాంగం తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

# మౌనగిరి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం


**స్వాగతం పలికిన అర్చకులు, నిర్వాహకులుడ - 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**

**ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సునీత**









**అనంతపురం ప్రతినిధి, ఎ నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోదక్షిణ భారత దేశంలోనే ఎత్తయిన (39అడుగులు) ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో మంగళవారం రోజు 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు నిర్వాహకులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సునీత ఇతర కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఎప్పటికీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం పై ఆమె నిర్వాహకులను అభినందించారు.

ఈ సందర్భంగా ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ అధ్యక్షురాలు దేవరకొండ కౌసల్య బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# కర్నూలు డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తులు ఆహ్వానం

**ఏఐసిసి అబ్జర్వర్ హెచ్.సి. యోగేష్ ప్రకటింపు - 29 వరకు నియోజకవర్గాల పర్యటన**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)** కర్నూలు జిల్లాలో కొత్త జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడి ఎంపిక కోసం అర్హులైన ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ కేంద్ర పరిశీలకులు, ఏఐసిసి కార్యదర్శి హెచ్.సి. యోగేష్ వెల్లడించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ అబ్జర్వర్లు సాకే శంకర్, సొంటి నాగరాజు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన ఈ వివరాలను తెలియజేశారు.యోగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొత్త డిసిసిని ఎన్నుకునే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి కాంగ్రెస్ నాయకుని అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పాత డిసిసి సభ్యులను వరుసగా కలుసుకుని నివేదిక సిద్ధం చేసి కేంద్ర అధిష్టానానికి పంపిస్తామని తెలిపారు.పర్యటనలో ప్రతి రోజు సేకరించిన నివేదిక కేంద్ర కార్యాలయానికి పంపబడుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరికలుకోడుమూరు పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులుజే. బండి రాజు, హలెన్ కుమార్, డి. శేషు, బి. నాగేశ్, మారెప్ప, ఎం. బాబు, లాసెటరన్స్, సల్మాన్, దానియేలు, ఏసేపు జమన్న తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ చేరికలను ఏఐసిసి అబ్జర్వర్ యోగేష్, ఏపీసీసీ అబ్జర్వర్లు సాకే శంకర్, సొంటి నాగరాజు సమక్షంలో స్వాగతించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారుమాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే. బాబురావు, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జి. నాగమధు యాదవ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రిబాషా మరియు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, యువ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, మైనార్టీ సెల్, ఎస్సీ%-%ఓబీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యత సమావేశం.



**గుత్తి నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు జర్నలిస్టుల ఐక్యత సమావేశం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు గోవిందరాజులు మస్తానప్ప తదితరులు మాట్లాడుతూ గుత్తి పట్టణ మరియు మండలంలోని జర్నలిస్టులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా జర్నలిస్టులు అందరూ ఐక్యతంగా ఉండి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవాలని ఇందుకు ఈ సమావేశ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని, జర్నలిస్టులకు ఏ సమస్యలు వచ్చినా ఏ ఇబ్బందులు వచ్చినా అందరూ అండగా ఉండి ఐక్యతగా పోరాడుతామని జర్నలిస్టులకు సీనియర్ జర్నలిస్టులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గోవిందరాజులు, మస్తానప్ప,అబ్దుల్,ఆయుబ్,రామకృష్ణ ఎల్లప్ప, ఖాజా,రఫీ,చాంద్,ఖాదర్ బాషా,బాషా,శ్రీధర్ బాలరాజు,పెద్దయ్య,సుధీంద్ర నాథ్,శ్రీనివాసులు,పూర్ణచంద్రరావు, విశ్వనాథరావు,రమేష్,హరి,నరేష్,కె ఎస్ కె సునీల్,రాజు,నిజాముద్దీన్,సాయి,రమేష్, జలీల్,నరసింహులు,శేఖర్, వీరాంజి నేయులు, గద్దల మోహన్ బాబు బాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి మండలంలో డీఈఓ ఆకస్మిక తనిఖీలు

**పదో తరగతి ఫలితాలపై దృష్టి -పాఠశాలల బోధన ప్రమాణాలు, రికార్డులు, మధ్యాహ్న భోజన నాణ్యతను సమీక్షించిన జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

క్రిష్ణగిరి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, ఎమ్మార్సీ కేంద్రం, కేజీబీవీ పాఠశాల, ఎరుకలచెరువు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ ఆకస్మికంగా సందర్శించారు. మోడల్ స్కూల్‌లో పాఠశాల ప్రార్థనలో పాల్గొన్న డీఈఓ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పూర్తి స్థితి, క్లిష్టమైన పాఠ్యాంశాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. డిసెంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే 100 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేసి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎమ్మార్సీ కేంద్రంలో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించిన ఆయన, ఈ నెలలో మండల ఎంఈఓ%-%1 హాజరు నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కేజీబీవీ పాఠశాలలో ఆరో తరగతి, పదో తరగతి విద్యార్థులకు స్వయంగా ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ పాఠాలు బోధించి వారి అవగాహన స్థాయిని పరిశీలించారు. కిచెన్‌ను పరిశీలించి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎరుకలచెరువు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం బోధన పరిస్థితిని పరిశీలించిన ఆయన, పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అయ్యే విధానంపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో 100% ఫలితాల సాధనకు ప్రతిజ్ఞ చేయించారు.

# టిడ్కో గృహాల కేటాయింపునకు రుణాల సులభీకరణపై మెప్మా వేగవంతమైన చర్యలు

**ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలతో చర్చలు లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)** కర్నూలు లో టిడ్కో గృహాల లబ్ధిదారులకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మెప్మా పీడీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మెప్మా సిఓలు, ఆర్పీలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూటిడ్కో ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని, లబ్ధిదారులకు గృహాల అప్పగింతను వేగవంతం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే టిడ్కో ద్వారా రుణాలు మంజూరు కాని లబ్ధిదారులకు ఈజీ ఫైనాన్స్, ఐఎఫ్ఎఫ్ఎల్ వంటి ప్రైవేటు సంస్థల ద్వారా రుణాలు పొందేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై వడ్డీ, ఇన్సూరెన్స్ తదితర అంశాలను లబ్ధిదారులకు వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా టిడ్కో గృహాల కోసం యస్‌హెచ్‌జి సభ్యులతో బుధవారం నుంచి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, లబ్ధిదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సిఒలు, డిసిఒ తదితరులు పాల్గొన్నారు.

# కేవిఆర్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం

**స్త్రీల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవా సంస్థల అవగాహన న్యాయ సేవాధికారులు, మహిళా కమిషన్ సందేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

కర్నూలు కేవిఆర్ డిగ్రీ కాలేజ్ ఆఫ్ క్లస్టర్ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు %c% జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రూఖయ్య బేగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సదస్సులో జడ్జి ఆయన మాట్లాడుతూ స్త్రీలపై గృహహింసలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది నవంబర్ 25ను స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అవగాహన ముఖ్యమని పిలుపునిచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, న్యాయ సమస్యలు ఎదురైనప్పుడు 15100 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. మహిళా కమిషన్ సభ్యురాలు రూఖయ్య బేగం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం జాతీయ మహిళా కమిషన్ ఏర్పాటు చేసిన 14490 ఉమెన్ హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని సూచించారు. సిఐ విజయలక్ష్మి సైబర్ చట్టాలు, క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సులోచన ఉచిత న్యాయసేవలు ఎలా పొందాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వి.వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రంగారెడ్డి, మహిళా సాధికారత సెల్ అధ్యాపకులు డాక్టర్ పద్మావతి, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల పీపీపీ విధానానికి వ్యతిరేకంగా

# ధర్మపేటలో కోటి సంతకాల సేకరణ

**కర్నూలు లో 47వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

కర్నూలు నియోజకవర్గంలోని 47వ వార్డు ధర్మపేటలో మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.వి. మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తెలంగాణలో మన రాష్ట్ర విద్యార్థులకంటే తక్కువ ర్యాంక్ వచ్చిన విద్యార్థులు డాక్టర్ సీట్లు పొందుతున్నా, మంచి ర్యాంకులు వచ్చిన మన రాష్ట్ర విద్యార్థులకు సీట్లు రాకపోవడం కూటమి ప్రభుత్వం కాలేజీల నిర్మాణాన్ని రెండు సంవత్సరాలుగా వాయిదా వేసినందువల్లే జరిగింది” అని విమర్శించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు వైస్సార్సీపీ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టిందని, ఈ ఉద్యమం ప్రజల హక్కుల కోసం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ నాయకులు, 47వ వార్డు నాయకులు, వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ఆటోల ద్వారా ప్రజల్లో సైబర్ భద్రతపై ప్రచారం**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు కర్నూలు పోలీసులు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ విక్రమసింహ ఆధ్వర్యంలో ఆటోలలో మైక్ ప్రకటనలు, ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టి సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువతే ఎక్కువగా సైబర్ మోసాలకు గురవుతున్నారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ, బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి కీలక వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో, ఇన్‌స్టెంట్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ వంటి పద్ధతుల్లో నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించడం ద్వారా మోసాల నుండి రక్షించుకోవచ్చని కర్నూలు పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ప్రతి అర్హుడికి పీఎం ఉజ్వల యోజన లబ్ధి అందించాలి

**విభాగాలు చర్యలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

కర్నూలు జిల్లాలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందేలా చర్యలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉజ్వల యోజన కమిటీ సమావేశాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన బీపీఎల్ కుటుంబాలు రేషన్ కార్డు, ఐడెంటిటీ ప్రూఫ్‌తో సమీప గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళా శక్తీకరణ, ఆరోగ్యకర జీవన విధానం, వంటగదిలో %భద్రత%-%సురక్షిత ఈ పథకం ఎంతో ప్రాధాన్యమని పేర్కొన్నారు. సిలిండర్ల డెలివరీ సమయంలో అదనపు డబ్బులు వసూలు చేయకుండా ఏజెన్సీలు కఠినంగా పర్యవేక్షించాలని, ధర పట్టికను స్పష్టంగా ప్రదర్శించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డెలివరీ బాయ్ తప్పనిసరిగా బిల్లు రసీదు ఇవ్వాలని సూచించారు. వినియోగదారులు ఏవైనా అవకతవకలు గమనించిన వెంటనే జిల్లా హెల్ప్‌లైన్ లేదా సివిల్ సప్లైస్ శాఖకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దీపం పథకం, గ్యాస్ సిలిండర్ డెలివరీపై ఐవీఆర్ఎస్ కాల్స్ జరుగుతున్న నేపథ్యంలో, కర్నూలు జిల్లా సంతృప్తి శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి సివిల్ సప్లైస్ అధికారి వెంకట రాముడు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి. భరత్

**రైల్వే సైడింగ్‌లు, కొత్త రైలు సేవపై విస్తృత చర్చ**

**- రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తామని హామీ**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక లాజిస్టిక్స్‌ను బలోపేతం చేయడానికి ఓర్వకల్, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల ఏర్పాటు అత్యంత కీలకమని వివరించినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కర్నూలు%-%విజయవాడ మధ్య కొత్త రైలు సర్వీస్‌ను ప్రారంభించాలని మంత్రి టి.జి. భరత్ కేంద్ర మంత్రిని కోరారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు ఈ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించినట్లు చెప్పారు. కర్నూలు ప్రజలు ఈ సేవపై ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చర్చించిన అన్ని అంశాలపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ తెలిపారు.

## కార్మికుల కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు

**ఎమ్మిగనూరు, నవంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్)**



మున్సిపల్ లో పారిశుద్ధ్య కార్మికులు బతికున్నప్పుడు పని చేయించుకుని, మరణించిన తర్వాత వారి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం దుర్మార్గం కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం తరఫున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తాంకూటమి ప్రభుత్వ (కౌన్సిలర్) దయాసాగర్, బీజేపీ నేత దేశాయ్ గురు రాజా రావుచనిపోయిన కుటుంబ సభ్యులకు హెూర్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చేపట్టిన 9వ రోజు నిరాహార దీక్షలకు బీజేపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# గుడిమెట్లలో మంచినీటి స్కీమ్ పునఃప్రారంభం

## స్వచ్ఛ జల సరఫరా ప్రభుత్వం లక్ష్యం: విప్ తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**
గుడిమెట్ల గ్రామపంచాయతీ పరిధిలో మరమ్మత్తులు పూర్తైన మంచినీటి స్కీమ్‌ను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య లాంఛనంగా పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, నీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరియు సంస్థల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.
మంచినీటి స్కీమ్ మరమ్మత్తులకు సహకరించిన క్రక్స్ బయో ఇథనాల్ కంపెనీ ప్రతినిధులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంస్థ సామాజిక బాధ్యతగా అందించిన సహాయం గ్రామ ప్రజలకు మేలు చేకూర్చిందని ప్రశంసించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్కీమ్ పునఃప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు తీరనున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేటనవంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సేవా సంస్థల పనితీరును మెరుగుపరచే లక్ష్యంతో శాసనసభ్యులు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు సంబంధిత శాఖలను పర్యవేక్షించాల్సిందిగా సూచించిన విషయం తెలిసిందే.
ఈ నేపథ్యంలో, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం (25వ తేదీ) ఉదయం స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.
సందర్శన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ప్రజలకు మరింత మెరుగైన మరియు వేగవంతమైన సేవలు అందించే దిశగా సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని ఎమ్మెల్యే గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, డోగుపర్తి విష్ణు, గుమ్మ వెంకటేష్‌తో పాటు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు ప్రభుత్వ పాఠశాలల్లో "చేతుల పరిశుభ్రత - ఆరోగ్య విద్య" కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆవిష్కరణ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు మండలం, జగ్గయ్యపేట, డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా సహకారంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేతులపరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు గోడ పత్రికలు, సోప్‌కిట్స్ మరియు ఉపాధ్యాయుల కరదీపికలు మంగళవారం ఆవిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ సీఎల్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంఎల్ ఏ మాట్లాడుతూ, "పాఠశాల దశలోనే పిల్లల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం. పరిశుభ్రత అలవాట్లు పిల్లలను అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచతాయి. ప్రతి పాఠశాలలో ఈ సామగ్రిని ఉపయోగించి నిరంతర ఆరోగ్య విద్య అందించాలి" అన్నారు. మండల ఎడ్యుకేషన్ అధికారులు మాట్లాడుతూ, పెనుగంచిప్రోలు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంపరిధిలో ఉండటంతో, విద్యార్థులకు చేతులపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని తెలిపారు. అదనంగా, చిత్రలేఖన, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సృజనాత్మ కతను పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి . రవీందర్, %DBSI% ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ .లక్ష్మీ, కర్నాటి రఘు, క్లస్టర్ కోఆర్డినేటర్ %ఝా%. సైదులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ మద్దతుతో విజయవాడలో డిసెంబర్ 12-14 బిజినెస్ ఎక్స్ పో




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో డిసెంబర్ 12 నుండి 14 వరకు ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్ పో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి మంగళవారం గుణదలలోని హోటల్ హయత్‌లో లాంఛనం గా ప్రారంభించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, "రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఉంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కొత్త పారిశ్రామిక పాలసీలను అమలు చేసింది. నూజివీడు వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాలు పరిశ్రమలకు ప్రత్యేక అవకాశా లను అందిస్తున్నాయి," అని పేర్కొన్నారు. బిజినెస్ ఎక్స్ పోలో కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ, పర్యాటక రంగం, ఫుడ్ ప్రాసెసింగ్, హాస్పిటాలిటీ, మరియు ఇతర వ్యాపార రంగాల ప్రమోషన్ జరగనుంది. ప్రతి సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర రావు, జనరల్ సెక్రటరీ రావూరి సుబ్బారావు, కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడు, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్వీ స్వామి తదితరులు పాల్గొన్నారు. మంత్రి పార్థసారథి చెప్పినట్లుగా, ఈ ఎక్స్ పో ద్వారా పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, ప్రజలు రాష్ట్రంలో పెట్టుబడులను పెంచే అవకాశాన్ని పొందగలుగుతారు.

# బ్రాహ్మణులపై దూషణ వీడియో- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్





## ఆర్డీవోకు గాయత్రి సేవా సంఘం వినతి

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 25: (రిపబ్లిక్ న్యూస్)**
బ్రాహ్మణ సమాజాన్ని దిగజార్చే విధంగా సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన వీడియోపై కఠిన చర్యలు తీసుకోవాలని నందిగామ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్డీవో బాలకృష్ణకు సోమవారం సంఘ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ కులాన్ని ఎగతాళి చేస్తూ, అవమానించేలా కొందరు చిత్రీకరించిన వీడియో సామాజిక వాతావరణాన్ని చెడగొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను పట్టించుకోకపోతే సమాజంలో విభేదాలు, అనుచిత వైఖరులు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డబ్బు కోసం వివాదాస్పద కంటెంట్‌ను మీడియా మాధ్యమాల్లో ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్న వారు%ఔ% యూట్యూబ్ నుండి ఆ వీడియోను తొలగించడంతో పాటు, బాధ్యులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండారు కేదార్నాథ్ శర్మ, ఈశ్వరప్రగడ రంగారావు, దివి సీతారామ చార్యులు, అన్నవరపు లక్ష్మీనరసింహం, కొమరగిరి వాచస్పతి, పబ్బరాజు జగన్, నందిరాజు కల్పన, వారణాసి రవిబాబు, వేదుల సుబ్రహ్మణ్యం, వీరప్పన్, వీ.ఎన్. శర్మ, ఏ.వి.శర్మ, ప్రకాష్ నందిరాజు, నందిరాజు రాజహనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టానికి టెక్నాలజీ తోడైతే రైతన్నకు తిరుగు లేదు: దేవినేని ఉమా

**ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
సాగును లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రారంభించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం రైతులకు మరింత ఉపయోగకరమవు తుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. పరిటాల గ్రామం లో మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని రైతులతో సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించిన ఉమా, "రైతు యాప్ ద్వారా పంట ధరలు, సమస్యల పరిష్కారం నేరుగా రైతుల మొబైల్‌కే చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇప్పుడేమో రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అధికారులు రైతుల వద్దకే వస్తున్నారు" అని తెలిపారు.
వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి కీలకమని సూచించిన ఆయన, "టెక్నాలజీని వాడిన రైతే అభివృద్ధి సాధిస్తాడు" అన్నారు. రైతుల జీవన ప్రమాణాలను పెంచేందుకు సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పంచసూత్రాల కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. డ్రిప్ ఇరిగేషన్, ఉద్యానపంటలకు ప్రభుత్వం భారీ రాయితీలు అందించడం తో పాటు విలువ





రూ.10 లక్షల డ్రోన్లను కేవలం రూ.2 లక్షలకే అందుబాటులోకి తీసుకువచ్చిం దని ఉమా తెలిపారు. చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఈ అవకాశాలను వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.
పరిటాల ప్రాంతంలోని 1600 ఎకరాల భూములను కాపాడేం దుకు తాము చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్న ఆయన, "నేడు ఆ భూముల విలువ కోట్లకు చేరింది%ఔ% ఇది మనందరి పోరాట ఫలితం" అన్నారు. రైతులకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేసేందుకు ఎంఎస్ఎంఈ %-%ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. రైతులకు ఆర్థిక భరోసాగా ప్రతి ఏడాది ?20,000 అందించడం ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమమని పేర్కొన్నారు.
ఉల్లి, కోకో, మామిడి రైతులు నష్టపోయిన సమయంలో వెంటనే సాయం అందించిన ప్రభుత్వం, పత్తి%-%పెసలు%-% మొక్కజొన్న రైతులకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆయన గుర్తుచేశారు. ధాన్యంఅమ్మకాల్లో ఆలస్యం లేకుండా 24 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం ఇదే మొదటిసారి అని ఉమా తెలిపారు.

# జగ్గయ్యపేట రహదారులు, వంతెనల అభివృద్ధికి రూ.170 కోట్ల మంజూరు కోసం ప్రతిపాదనలు

## ఎమ్మెల్యే తాతయ్య ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డీ కు ప్రతిపాదనలు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం లోని రహదారులు మరియు వంతెనలు గతేడాది సెప్టెంబర్ 2024 మరియు ఆగస్టు 2025 లో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్నాయి. ఈ రహదారులు పునరుద్ధరించి అభివృద్ధి చేయడానికి మొత్తం రూ.170.51 కోట్ల విలువైన ప్రతిపాదనలు రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి సెక్రటేరియట్‌లో సమర్పించారు.
మహానగరాల భక్తులు తరచుగా సందర్శించే లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం (పెనుగంచిప్రోలు), శ్రీ భవాని ముక్తేశ్వర



స్వామి దేవాలయం (ముక్త్యాల) వంటి ప్రధాన దేవాలయాలకి వెళ్లే మార్గాలపై వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయి.
%MDR% రోడ్ల అభివృద్ధి:
మొత్తం 8 ప్రధాన %వీణ=% రహదారుల మరమ్మత్తులు, బీటీ పనుల కోసం రూ.12.01 కోట్లు ప్రతిపాదించారు.
**ప్రధాన రహదారులు:**
జొన్నలగడ్డ రోడ్ అనిగండ్లపాడు
అనిగండ్లపాడు కాకరవాయి
వత్సవాయి వేమవరం
శివపురం అనిగండ్లపాడు
జొన్నలగడ్డ రోడ్ దాములూరు
కొనసాగరం పెనుగంచిప్రోలు
%SH% రోడ్లు %ఆ% వంతెనల అభివృద్ధి:
రాష్ట్ర ప్రధాన రహదారులు మరియు కీలక వంతెనల పునర్నిర్మాణానికి రూ.158.50 కోట్లు ప్రతిపాదించారు:
%NH%-9 నుండి మక్కపేట పెనుగంచిప్రోలు మార్గం అభివృద్ధి: రూ.3.50 కోట్లు
జగ్గయ్యపేట వైరా రహదారి 14/8 కిమీ వద్ద హై లెవల్ వంతెన పునర్నిర్మాణం: రూ.125 కోట్లు
జగ్గయ్యపేట ముక్త్యాల రహదారి 2/8 కిమీ వద్ద వంతెన పునర్నిర్మాణం: రూ.30 కోట్లు
ఎమ్మెల్యే తాతయ్య తెలిపారు, "ఈ రహదారులు భక్తులు, రోజువారీ ప్రయాణికులు, వ్యవసాయ వాణిజ్యరవాణాకు అత్యంత కీలకమని, పనులు అత్యవసరమని" అన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రతిపాదనలను ప్రభుత్వానికి ముందుకు పంపిస్తామని హామీ ఇచ్చారు.

# కర్నూలు జిజిహెచ్ లో రూ.14.6 కోట్లతో 'విశ్రాంతి సదన్' నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన

## పవర్ గ్రిడ్ సిఎస్ఆర్ నిధులతో 150 పడకల ఆధునిక జి+3 వసతి భవనం ఎన్బిసిసి రూపకల్పనలో 18 నెలల్లో పూర్తి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో రోగుల అటెండెంట్ల కోసం నిర్మించబోయే 'విశ్రాంతి సదన్' ప్రాజెక్టు పనులపై ఆసుపత్రి అదనపు డీఎంఈ %ఆ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. రూ.14.6 కోట్ల వ్యయంతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో, ఎన్బిసిసి ఆధ్వర్యంలో ఈ వసతి భవనం త్వరలో నిర్మాణానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.



స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో నిర్మించనున్న ఈ జి౦3 అంతస్తుల ఆధునిక వసతి భవనం మొత్తం 150 పడకల సామర్థ్యంతో రూపొందించబడుతుంది. సింగిల్ రూములు, ట్విన్ షేరింగ్ రూములు, డార్మిటరీలు, మహిళలకు ప్రత్యేక వసతి గదులు వంటి సౌకర్యాలను కలిగి ఉండేలా ఆర్కిటెక్ట్‌లు డిజైన్ చేసిన నమూనాలను పవర్ గ్రిడ్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.
జిజిహెచ్ పరిసరాల్లో రోగుల బంధువులకు వసతి సమస్యలను పరిష్కరించే ప్రధాన ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని, 18 నెలలలో నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.
సమీక్ష సమావేశంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, పవర్ గ్రిడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి, ఎన్బిసిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్) అబ్దుల్ రహీమ్, భవన ఆర్కిటెక్ట్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# జూటూరు గ్రామంలో జరిగిన రైతన్న- మీకోసం ఇంటింటి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య

**పాములపాడు నవంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో రైతు "వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల" ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా – మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా- మీకోసం పాంప్లెట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య మాట్లాడుతూ సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చాం అన్నారు. 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్



ద్వారా జూటూరు గ్రామానికి చెందిన జి.చంద్రకళ కి 15860 /- రూపాయలు చెక్కును ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్, మిట్టకందాల మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్, జూటూరు నాయకులు నాయిని.మధు, నాయిని.ఉపేంద్ర, యూనిట్ ఇంచార్జ్ రాము, రామకృష్ణ, పూసల కృష్ణ, మద్దిలేటి, రామస్వామి, అర్జున్ గౌడ్, పాములపాడు సొసైటీ చైర్మన్- రాయపాటి.గోవిందు, రుద్రవరం సురేష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు-షేక్.కరీంబాష, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- లింగాల.నాగరాజు, శంకర్ గౌడ్, యేసేపు, అల్లిసాహెబ్, తుమ్మలూరు సర్పంచ్ వి.వరప్రసాద్, మేకల.రాజశేఖర్, నాగలక్ష్మి రెడ్డి, ఐటీడీపి రమేష్ నాయక్, ఇబ్రహీం, మనోహర్, ప్రేమరాజు,లింగాల స్వాములు, అగ్రికల్చర్ అధికారి ఎం.వి.మహేశ్వర్ రెడ్డి, ఈ ఓ పి ఓ ఆర్ డి-సులోచన, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవాలు 24 నుండి







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబరు 25: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని కుమారస్వామి నగర గణపతి శ్రీ వల్లి%-%దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 24 నుండి 28 వరకు ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సోమవారం సాయంత్రం విశ్వక్సేనారాధన, అంకురారోపణ, హోమాలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.25వ తేదీ మంగళవారం స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, నిత్యహోమాలు, 'పెళ్లికొడుకు' కార్యక్రమం నిర్వహించనున్నారు.26వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీ వల్లి%-%దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి దివ్యకళ్యాణం ఘనంగా జరగనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకుఅన్నప్రసాద వితరణ ఉంటుంది.27వ తేదీ గురువారం మూలమంత్ర హోమాది క్రతువులు, పూర్ణాహుతి, స్వామివారి గ్రామోత్సవం నిర్వహించబడుతుందని కమిటీ వివరించింది.28వ తేదీ శుక్రవారం దీపోత్సవం, ఊంజల సేవతో ఉత్సవాలు ముగియనున్నాయి.

ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

# కృపా సాగర్ చావుకు కారణం అయిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

## . అన్న దినేష్ ప్రజా సంఘాల నాయకులు







**ఎమ్మిగనూరు, నవంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలో కృపా సాగర్ చావుకు న్యాయం కావాలి అంటూ అన్న దినేష్ ప్రజా సంఘాల వారిని వెంటబెట్టుకుని వారి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకుని ఆయనకు పూలమాలవేసి నా తమ్ముడిని చంపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని నినదించి మరల ఎమ్మార్వో కార్యాలయానికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా రావడం జరిగింది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కృపా సాగర్ చావుకు న్యాయం కావాలంటూ అలాగే అతడిని వేధింపులకు గురిచేసి చనిపోయేలా చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ప్రజాసంఘాలవారు ఉవ్వెత్తున నినదించడం జరిగింది.వారు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని డిటి వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మృతుని అన్న దినేష్ మాట్లాడుతూ తన తమ్ముడు ఐదుగురు బ్లాక్ మెయిల్ వేధింపుల వల్ల నవంబర్ 7వ తేదీన తను నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబ్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని అలాగే 8 వ తేదిన ఎమ్మిగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఐదుగురు పై ఎఫ్ ఐ ర్ నమోదు చేయడం జరిగిందని ఎఫ్ ఐ ర్ నెంబర్ 260/2025 గా వుంది కానీ ఇంతవరకు నిందితులను అరెస్టు చేయకుండా మా తమ్ముడు చావుకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలంటూ ఆయన అధికారులను కోరడం జరిగింది. తర్వాత మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న మాట్లాడుతూ ఐదుగిరి నిందితుల పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని కానీ వారిని ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారు అంటూ ఆయన సూటిగా ప్రశ్నించడం జరిగింది.ఇందులో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందంటూ ఆయన పేర్కొన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేయకపోతే తమతో పాటు కలిసి వచ్చే అన్ని ప్రజాసంఘాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులను కలుపుకొని నిందితులను అరెస్టు చేసేదాకా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని త్వరలోనే కలెక్టరేట్ ను కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. నిందితుల నుండి దినేష్ మరియు తన కుటుంబానికి ప్రాణహాని ఉంది కాబట్టి తక్షణమే నిందితులను అరెస్టు చేసి దినేష్ కుటుంబానికి రక్షణ కల్పించాలని ఆయన పేర్కొనడం జరిగింది. దినేష్ తన తమ్ముడి చావుకు న్యాయం కావాలంటూ తమను ఆశ్రయించడం జరిగిందని కనుక వారికి న్యాయం జరిగేదాకా ప్రజా సంఘాల అందరం కూడా వారికి సహాయంగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఏదేమైనా దినేష్ కుటుంబానికి ప్రాణహాని ఉంది కాబట్టే తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని మీడియా ముఖంగా పోలీసులను కోరడం జరిగింది.

# బకాయి పడ్డ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించండి

## ఆర్ ఎం టి యు డిమాండ్.





**ఓబులవారిపల్లి నవంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.**

బకాయిపడ్డ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని ఆర్ ఎం టి యు మంగళవారం డిమాండ్ చేశారు అంతేకాకుండా పిఎఫ్, ఇఎస్ఐ వెంటనే చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆర్ యం టి యు అధికారులను కోరారు రైల్వే కోడూరు మంగళవారం నాడు ఆర్ ఎమ్ టి యు అన్నమయ్య జిల్లా కన్వీనర్ కామ్రేడ్ దాసరి జయచంద్ర పంచాయతీ కార్యాలయం నందు కార్మిక సమస్యల గూర్చి టీడీపీ జిల్లా నాయకులు పోతురాజు నవీన్ తో చర్చలు జరపడ్డం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కారమయ్యే దిశగా అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన పరిశుద్ధ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది.కార్మికులనుద్దె సించి కామ్రేడ్ దాసరి జయచంద్ర మట్లాడుతు గ్రీన్ అంబాసిడర్లకు,8 నేలలు నుండి జీతాలు ఇవ్వడం లేదని పెండింగ్ జీతాలు,పంచాయితీ కార్మికులకు పిఎఫ్,ఇఎస్ఐ బకాయిలు ఆఫీస్ స్టాప్ మరియు మేస్త్రీలకు,డ్రైవర్లు కు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు కనీస వేతనం:21,000,ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులకు గతంలోనే హైకోర్టు 2015 వ సంవత్సరంలో ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తున్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ 6000 ఇవ్వాలని 132వ జి.ఓ అమలకు 551 జీవో ఆటంకముగా ఉన్నదని దీనిని రద్దుచేసి, 132, 57 జీవోలు అమలుచేయాలన్నారు, టెండర్లు రద్దుచేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, బకాయి జీతాలు చెల్లింపు, పనిముట్లు, రక్షణ పరికరాలు, యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ పరిశుభ్రత ప్రజారోగ్యం పర్యావరణాన్ని కాపాడేందుకు మా ప్రాణాలను పణంగా పెడుతున్నామన్నారు విష వాయువులు మా ఆరోగ్యాన్ని సైతం దెబ్బతీస్తున్నాయి ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు చేస్తున్నాము. అయినా ప్రతి నెల జీతాలు ఇవ్వడం లేదన్నారు స్వచ్ఛ భారత్ కార్మికులకు కుడా రెండు నుండి 8 నెలలు బాకయిలు ఉన్నాయి. దీనితో మా కుటుంబాలు పస్తులు తో బతకాల్సి వస్తుదన్నారు గత మూడు సంవత్సరాలుగా జీతాలు కూడా పెంచలేదని నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్,, గ్యాస్, కరెంటు, ఆర్టీసీ చార్జీలు, విద్యా వైద్య ఖర్చులు, ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు

లేని యెడల రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రాబోయే రోజులలో నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో చెన్నయ్య, పెంచలమ్మ,పెంచలయ్య, గజ, తేజ, పుల్లయ్య,జయరామయ్య, పార్వతి, పోలయ్య, చిన్నా, యానాదమ్మ, కనకయ్య, లక్ష్మి, మారయ్య, శేషాద్రి, అచ్చమ్మ, కృష్ణయ్య, రాజమ్మ, యేరికిలమ్మ, చెనమ్మ, దర్గావతి, నాగేంద్ర, కనకయ్య, చిన్నా, వెంకటశేషమ్మ, చినపెంచలమ్మ, రాజేష్ పెంచలమ్మ, పుల్లయ్య, వెంకటేష్, పెంచలయ్య, కృష్ణవేణి, కిషోర్, సుధాకర్, వెంకటేష్, మహేష్, శివ, గంగయ్య సుబ్రహ్మణ్యం, పెంచలయ్య, గంగయ్య, రమణ, వెంకటయ్య. మొదలగు కార్మికులు పాల్గొన్నారు.

# చిట్టూరి హై స్కూల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

## - బొండా ఉమా విద్యార్థులకు బహుమతులు పంపిణీ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**

విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 36వ డివిజన్ గాంధీ నగర్ పరిధిలోని చిట్టూరి హైస్కూల్లో సాయంత్రం 4 గంటలకు 6వ నుండి 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల కోసం "భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (%ుణ%), హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఎన్టీఆర్ జిల్లా సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ప్రధానోత్సవం లో బహుమతులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విద్యార్థు లకు అందజేశారు. ఈ సందర్భం గా బొండా ఉమ మాట్లాడుతూ, భగవద్గీత కేవలం మత గ్రంథం కాదు, అది జీవిత సత్యాలను, ధర్మం, కర్మ, జ్ఞానం, భక్తి, యోగం వంటి అంశాలను బోధించే మహాగ్రంథం అని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే రామాయణం, గీత వంటి మహాగ్రంథాలను చదివితే, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించగలరు, జీవిత మార్గదర్శకంగా అవి మారతాయని, వ్యక్తిత్వం, క్రమశిక్షణ, లక్ష్య సాధనలో ఇవి సహాయపడతాయని చెప్పారు.

ఈ పోటీ విజయవాడ నగరం లోని పలు పాఠశాలల్లో కూడా నిర్వహించబడుతున్నట్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ, సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగడానికి అవకాసం లభిస్తున్నట్లు బొండా ఉమ తెలిపారు. కార్యక్రమంలో చిట్టూరి హై స్కూల్ హెడ్మాస్టర్ హారిక, జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు బొగ్గరపు వెంకట బాలకోటేశ్వరరావు, శ్రీవారి సేవకులు శోభన్ బాబు, వేద పండితులు మంగిపుడి వెంకట శాస్త్రి, అంబడిపూడి మహావిష్ణు, 33వ డివిజన్ ఇన్చార్జి గార్లపాటి విజయకుమార్, ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ సివికే ప్రసాద్, విశ్వ ధర్మ పరిషత్ సభ్యులు ఉప్పులూరి శేష ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ గుండయ్య నాయుడు భౌతిక కాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.





**ఓబులవారిపల్లి నవంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.**చిట్వేల్ మండలం కె కందులవారిపల్లి గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కందుల గుండయ్య నాయుడు మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి రాష్ట్రప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ మరియు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూల పల్లవేసి నివాళులర్పించారు అనంతరం గుండయ్య నాయుడు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆయన మృతి పట్ల తమ తీవ్ర సంతాపాన్ని తానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరపున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల సీనియర్ నాయకులు పున్నాటి వాసుదేవ రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రసాద్ రెడ్డి %చీణూా% కూటమి నాయుకులు పాల్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని పరిశీలన

## -జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట అధ్యక్షుడు చిక్కం జానయ్య



**ఎమ్మిగనూరు, నవంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గ గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామంలోన ప్రభుత్వ స్థలంలోన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టాలని స్థలాన్ని సేకరించడంతో నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు నిలబెట్టడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలు అందరు కూడా సహకరించాలి. ఎర్రబాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టి అంటరానితనం పోగొడతామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ గోనేగండ్ల మండల అధ్యక్షులు ప్రసన్నకుమార్ జై భీమ్ఆర్పీఎస్ గోనేగండ్ల మండల కన్వీనర్ సోమన్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ నాయకులు జాను ఎర్రబాడు గ్రామస్తులు హనుమన్న తదితరులు ఎర్రబడ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మాయి లను అబ్బాయి లతో సమానత్వంతో చుడాలి




**ఎమ్మిగనూరు,నవంబర్, 25, (రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరు మండలం లో, "నయీ చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు" జాతీయ కార్యక్రమం- జెండర్ సమానత్వం కొరకు కార్యక్రమంలో మండలస్తాయి లోని జెండర్ కమిటీ లోని ఎంపీడీఓ ఎ ఒ అనసూయమ్మ మేడం, తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది, ఐసిడిసిసూపర్ వైజార్ సిబ్బంది , పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వెలుగు ఆఫీస్ నుండి ఏపిఎం జయశ్రీ అధికారులు, ప్రగతి మండల సమాఖ్య జెండర్ కమిటీ సభ్యులు చందబీ, రాధమ్మ అందరు కలసి ఈరోజు కేంద్ర మంత్రి గారిచే ప్రారంభించిన వర్చువల్ ప్రోగ్రామ్ కు హాజరు కావడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జెండర్ ప్రతిజ్ఞ, మానవహారం, మహిళలపై హింసకు వెతిరేకంగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు, ఎంపీడీఓ ఆఫీస్,సిబ్బంది తహసీల్దార్ సిబ్బంది ఆ, వెలుగు సిబ్బంది సీసీ లు నల్లన్న, అరుణ, రాజన్న, ఈరమ్మ, అకౌంటెంట్ సరస్వతి, విఓఏ బాషా, నడవలయ్య, ఉష జ్యోతి,ఎల్లన్న లు,మండల జెండర్ కమిటీ సభ్యులు, %SHG% మహిళలు హాజరు కావడం జరిగింది పెద్దఎత్తున పాల్గొన్నారు

## సేంద్రియ వ్యవసాయంతో నేల ఆరోగ్యం పెంపు

**- డిడిఏ మద్దిలేటి, ఏవో పవన్ కుమార్..**



**బండి ఆత్మకూరు, నవంబర్ 25,( రిపబ్లిక్ న్యూస్ ):-** స్థానిక ఏపీమోడల్ స్కూల్లో విద్యార్థులకు వ్యవసాయ శాఖ అధికారులు భూసార ఆరోగ్యంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు భూమి ఆరోగ్యం, భూమి సారవంతం, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన భూమి కోసం నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతము నేల ఆరోగ్యము పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు విరివిగా వాడాలని విద్యార్థులకు తెలియజేశారు. భూసార పరీక్ష ఆవశ్యకత గురించి,మట్టి నమూనాలు ఏవిధంగా తీసి ల్యాబ్ పంపాలో విద్యార్థులకు తెలియజేసి విద్యార్థుల చేత మట్టి నమూనాలు సేకరణ ప్రదర్శించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకం, తద్వారా వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవచ్చునని అదేవిధంగా నేల కాలుష్యాన్ని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవడం ద్వారా మానవాళి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆత్మ బిటియం ఉమామహేశ్వరి, వ్యవసాయ సిబ్బంది సింధు ప్రకృతి వ్యవసాయ సిఆర్పి సౌజన్య, మోడల్ స్కూల్ హెచ్ఎం సయ్యద్ రఫీ టీచర్లు రషీద్ మీరాబాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి.

**ఓబులవారిపల్లి నవంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లె మండలం పెద్దవరంపాడు గ్రామ జి పి ఫీడర్ ఛానల్ పరిసరాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను రాజంపేట క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి మృత్యుంజయరావు మంగళవారం తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కాలువలను లోతుగా తొవ్వి ఆ మట్టిని రోడ్డుకు ఇరువైపులా పోయాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు అంతేకాకుండా ప్రతి ఒక్కరు పనులు చేసేటప్పుడు జాగ్రత్తగా పనిచేయాలని పంచాయతీలోఎక్కడైనా రోడ్లకు ఇరువైపులా వండ్రు మట్టితోకాలువలు పూడి పోయి ఉన్న వాటిని లోతుగా తవ్వి ఆ మట్టిని బయటే పోసి వర్షపు నీరునేరుగా చెరువుల లోకి వెళ్ళే విధంగా చూడాలని ఆయన అన్నారు అనంతరం పనులు పూర్తయిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా పట్టికలో మీ పేరును హాజరు పలికి ప్రజెంట్ వేసుకొని పోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో టెక్నాలజీ అసిస్టెంట్ శివప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు.ఉపాధి కూలీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే






**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం,ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామం లో రైతు "వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల" ఆధ్వర్యం లో నిర్వహించిన "రైతన్నా - మీకోసం" కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ%శీ% లో రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం పాంప్లెట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం లో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి అవగాహన కల్పిస్తున్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగిరెడ్డి మోహన్ రెడ్డితహసీల్దార్, ఎంపిడిఓ,మండల వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి**



**ఎమ్మిగనూరు, నవంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం

**-అక్కడికక్కడే ఒకరు మృతి -మోటార్ సైకిల్ ను ఇన్నోవా కార్ ఢీ**




**ఎమ్మిగనూరు, నవంబర్ ,25 ( రిపబ్లిక్ న్యూస్)** మండల కేంద్రంలోని బోడబండ గ్రామానికి చెందిన వడ్డే రామకృష్ణ , వడ్డె కేశన్న ఘోర ప్రమాదనికి గురైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లో కి వెళితేమంగళవారం సాయంత్రం బోడ బండ గ్రామానికి చెందిన వడ్డె కేశన్న వయసు (55), వడ్డే రామకృష్ణ వయస్సు, వాళ్ళ అవసర నిమిత్తం ఎమ్మిగనూరు పట్టణానికి వచ్చి పని ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా నవోదయ స్కూల్ సమీపంలో ఆదోని పట్టణానికి చెందిన బిజెపి జిల్లానాయకులు రామకృష్ణ ,విట్టకిష్టప్ప వారితోపాటు మరో ఎన్నో వాహనంలో కర్నూల్ నుండి తిరిగి ఆదోనికి వెళుతుండగా వాహనాన్ని ఢీకొట్టడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో వడ్డే కేశన్న, వడ్డే రామకృష్ణ లను ఆసుపత్రులకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో వడ్డె కేశన్న మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వడ్డే రామకృష్ణకు తీవ్ర వారు బంధువులు తెలిపారు మెరుగైన చికిత్స కొరకు ఎమ్మిగనూరు నుండి కర్నూలుకు తరలించినట్లు బంధువులు తెలిపారు ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కేశన్న బంధువులు కన్నీరు మున్నీరు గా గ్రామం అంత విషాదఛాయలు అమలుకున్నాయి కేశన్న మృతి చెందడం తెలిసిన వెంటనే డాక్టర్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కర్నూలు జిజిహెచ్ లో పలు ఓపీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్

**సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణపై కఠిన సూచనలు సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 25)**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జి జి హెచ్ లో పలు ఓపీ విభాగాలకు సూపరింటెండెంట్ %ఞ% అదనపు డిఎంఈ డా. కె. వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జనరల్ మెడిసిన్, ఆర్థో, జనరల్ సర్జరీ, ఇఎన్టీ, సైకియాట్రి, సూపర్ స్పెషాలిటీ, గైనిక్, పీడియాట్రిక్స్ తదితర విభాగాలను పరిశీలించారు.

డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూఓపీ ఎంట్రీలు, రికార్డులు, యుహెచ్ఐడి నమోదు తప్పనిసరిగా చేయాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ హెచ్ ఆర్(ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్) అమలు పై పూర్తిగా సమీక్ష చేసి, పేషెంట్ వివరాలు సంబంధిత మాడ్యూళ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ఆర్థో విభాగంలో పేషంట్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు.వైద్యులు సమయపాలనకు కట్టుబడి ఉండాలి, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్లు డా. లక్ష్మీబాయి, డా. నాగేశ్వరరావు, సిఎస్ఆర్ఎమ్ఓ డా. పద్మజ, డిప్యూటీ సిఎస్ ఆర్ఎమ్ఓ డా. పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, ఏఎమ్ఆర్ఓ డా. క్లింటన్, డా. సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**జాతీయ సమైక్యత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**ఓర్వకల్ నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**

భారత దేశ తొలి ఉప ప్రధానిగా, తొలిహోమ్,మినిస్టర్‌గా,ఉక్కుమనిషిగా భారతరత్నగా చిరస్థాయిగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మంగళవారం వెలుగోడులో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మంగళవారం మై భారత్ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఆమెకు మై భారత్ మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి రాహుల్ గిరి రెడ్డి, నూలు నాగేశ్వరరావు, ప్రతాప్ ఆచారి, పురుషోత్తం గౌడ్, వీరబ్రహ్మం, సురేష్ కుమార్, తిరుపాల్




నాయక్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

లిటిల్ ఏంజిల్స్, డి పాల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపీ శబరి ఆసక్తిగా వీక్షించారు.అనంతరం సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "జాతీయ సమైక్యతా స్ఫూర్తికి ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్. ప్రజలంతా భేదాభిప్రాయాలు పక్కన పెట్టి జాతీయ ఐక్యత భావంతో ముందుకు సాగాలి" అని తెలిపారు. లిటిల్ ఏంజిల్స్ పాఠశాల యాజమాన్యం డా. ఎం.ఎఫ్. ఇమ్మాన్యుయేల్, అప్పియా ప్రశాంత్‌లు ఎంపీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు సహా పలువురు అభిమానులు కూడా ఆమెను సన్మానించారు. ఎంపీ శబరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీనగర్, పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా భారీగా సాగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్, ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్, మధు గౌడ్, సుబ్బయ్య, శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లిటిల్ ఏంజిల్స్, మోడల్, డిపోల్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం

**- భీమవరం గ్రామంలో హోమాలు, పూజలు!"**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట**
**నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం ఉత్సవం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో ఘనంగా జరుగనుంది. ఈ పుణ్యకార్యక్రమం బుధవారం, 26నవంబర్ 2025 న, శ్రావణ నక్షత్ర యుక్త మకర లగ్నంలో ఉదయం 10:46 నిమిషాలకు నిర్వహించబడతుంది.

ఈ ప్రత్యేక మహోత్సవంలో వివిధ వైధిక కార్యక్రమాలు, హోమాలు మరియు పూజలు జరిగే యీ ఉత్సవంలో, గణపతి పూజ, వాస్తు హోమం, సుబ్రహ్మణ్య పాశుపత హోమం, నవగ్రహ హోమం, అఖండ దీపారాధన, మహా పూర్ణాహుతి తదితర పవిత్ర కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రధాన కార్యక్రమాలు ఉదయం





6:00 గంటలకు ప్రారంభమై, ఉదయం 11:30 గంటలకు అన్న సమారాధనతో ముగియనుండ గా, ఈ కార్యక్రమాలు ప్రముఖ బ్రాహ్మణులైన సుబ్రహ్మణ్య ఉపాసకులు, దుర్వాసుల రాజీవ్ తేజస్వి శర్మ, దుర్భాకుల హరి కృష్ణ శర్మ, భీమవరం గ్రామ పెద్దలు మరియు పూజారుల సమక్షంలో జరగనున్నాయి.

**ముఖ్య గమనిక:**

ఈ మహోత్సవంలో సంతానము లేని వారు, వివాహం కానివారు, కుజ దోషం ఉన్న వారు తప్పకుండా ఉదయం 6:00 గంటలకు పీటల మీద కూర్చొని పూజా కార్యక్రమాలలో పాల్గొనవలసినది. ఈ పవిత్ర మహోత్సవం కోసం భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 25 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలో పర్యటించారు మండలంలోని పాతగూబాలవారి పల్లి కి చెందిన ఈశ్వర్ గృహప్రవేశానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి హాజరయ్యారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు. గ్రామం యందు ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు నాగభూషణారెడ్డి ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ,పవన్ రాయల్,శంకరప్ప, ఓబులేసు, ఈశ్వరయ్య, బాలాజీ, కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ ని పరిష్టం చేసే విధంగా...

# కమిటీల నియామకం.

**హర్షం వ్యక్తం చేసిన నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్)** :జనసేనపార్టీ ని పరిష్టం చేసే విధంగా కమిటీల నియామకం, మార్పుల పై నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు హర్షం వ్యక్తం చేశారు, మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ నుంచి జిల్లా,నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేసిన తమ పార్టీ అధినేత,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఇందులో బాగంగా ముఖ్య నేతలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశాడన్నా రు. కార్యకర్తల మనోభావాలను దృ ష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారని తెలిపారు,జిల్లాల్లో పార్టీ బలోపేతం పైన పలు సూచనలు చేశాడన్నారు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూడా పార్టీ బలోపేతానికి జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం బృందం అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలు,సూచనలు స్వీకరించి కమిటీలు వేయడం ద్వారా పార్టీ చాలా బలోపేతమై పటిష్టంగా ఉంటుందని నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాది రైతు ప్రభుత్వం

**రైతు పక్షపతిగా సీఎం నారా చంద్రబాబు పనిచేస్తున్నారు.**

**రైతుల మేలుకోసమే రైతన్నా.. మీ కోసం -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** మాది మంచి రైతు ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపతిగా పాలన చేస్తున్నారు, రైతల మేలుకోసం రైతన్నా.. మీ కోసం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి ఆవరణలో రైతన్నా.. మీకోసం అవగాహన సధస్సు జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ, మైకనేజేషన్ టెక్నాలజీ, ప్రకృతి వ్యసాయం, ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడి సాయం రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మా ఉమ్మడి ప్రభుత్వం అని, ఉమ్మడి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. 'రైతన్నా–మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో ఉమ్మడి ప్రభుత్వం పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు, ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి, అన్నదాతలకు అన్నివిధాలా అండగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, రైతులు చంద్రుడు, శివ, కరీం, సత్యం రెడ్డి, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**









**నంద్యాల క్రైం, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల ఏఎస్పీ ఎం.జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల రామకృష్ణ రెడ్డి డిగ్రీ కళాశాలలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెల్మెట్ వినియోగం, మద్యం తాగి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, వాహనాల్లో అతిగా లోడ్ వేయడం, ట్రిపుల్ రైడింగ్, వ్యతిరేక దిశలో డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' ప్రాధాన్యం, ప్రమాద బాధితులను సహాయం చేసే వారికి సంరక్షణ కల్పించే 'గుడ్ సమారిటన్ చట్టం' గురించి కూడా వివరించారు. ఇతర రోడ్డు నిబంధనల ఉల్లంఘనల ప్రభావాలను కూడా తెలియజేశారు. విద్యార్థులకు అవగాహన వీడియోలు, పోస్టర్లు ప్రదర్శించి రోడ్డు భద్రతపై స్పష్టమైన సమాచారం అందించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, సమాజంలో రోడ్డు భద్రత సందేశాన్ని పంచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

# విద్యాశాఖ కార్యాలయం కోసం భూమి పూజ

**ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే**



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**మంగళవారం ఓర్వకల్లుమ మండలం నందు నూతన మండల విద్యాశాఖ కార్యాలయం కోసం భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాసాగర్ ఎంపీడీవో శ నాగ అనసూయ , ఎంఈఓ ఓంకార్ యాదవ్ మరియు శ్రీధర్ బాబు , మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నాగిరెడ్డి , మాజీ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి హుస్సేన్ భాష, రాజు, సుధాకర్ రెడ్డి, ఏసేపు,కార్యకర్తలు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# చిరుధాన్యాల వినియోగం మానవుల జీవనశైలిలో

# అనేక అనుకూల మార్పులు తీసుకొస్తాయి

**జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ -సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చు- డా. ఖాదర్ వలి**





**నంద్యాల బ్యూరో, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** చిరుధాన్యాల వినియోగం వల్ల మానవుల ఆరోగ్య జీవనశైలిలో అనేక అనుకూల జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త, మిలెట్స్ మాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే డాక్టర్ ఖాదర్ వలీ గారిచే భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.హేమ, ఆర్ఎఆర్ఎస్ డైరెక్టర్ డా.జాన్సన్, నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిరెడ్డి, మిబుల్స్ వ్యవస్థాపకులు ఎ.వి.రామ్ సుబ్బారెడ్డి, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, ఆరోగ్య అభిలాషులు, గృహిణులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ, చిరుధాన్యాల వినియోగం మానవుల జీవనశైలిలో అనేక అనుకూల మార్పులను తీసుకురావడంతో పాటు ఆరోగ్య పరంగా కూడా ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. శారీరక, మానసిక వికాసానికి చిరుధాన్యాలు దోహదపడతాయని చెప్పారు. మిల్లెట్స్‌ను ఆహారంలో చేరుస్తే రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల, ఎముకలకు బలాన్నందించడం వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. వీటిలో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలున్నందున మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి చిరుధాన్యాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.అంతకుముందు డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య రక్షణకు సిరిధాన్యాలే మార్గమన్నారు. సిరి ధాన్యాలు భారతీయ ఆహార వ్యవస్థలో శతాబ్దాలుగా ఉన్న సంప్రదాయ ధాన్యాలు అని, ఆధునిక జీవనశైలి కారణంగా పక్కనపెట్టబడిన ఈ ధాన్యాల పునరాగమనమే భవిష్యత్తు ఆరోగ్య రక్షణకు మార్గమని పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు, కొవ్వు పెరుగుదల, హార్మోన్ అసమతౌల్యం, హృదయ రోగాలు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో సిరి ధాన్యాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని శాస్త్రీయ ఉదాహరణలతో వివరించారు. సిరి ధాన్యాల సాగు పర్యావరణానికి అనుకూలమని, తక్కువ నీటితో మరియు తక్కువ వ్యయంతో పెంచవచ్చు కాబట్టి రైతులకు ఆర్థికంగా కూడా లాభదాయకమని తెలిపారు. రసాయన ఎరువుల అవసరం లేకుండా సహజ పద్ధతుల్లోనే మంచి ఉత్పత్తి ఇచ్చే ఈ ధాన్యాలను ప్రోత్సహించడం ప్రభుత్వాలూ, రైతులూ, వినియోగదారులూ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలి అని సూచించారు. మనుషుల ఆరోగ్య శైలి, జీవన విధానాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యత పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధులు కూడా చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు.అనంతరం జిల్లా ప్రతీకగా నిలిచిన నంది విగ్రహాన్ని పద్మశ్రీ డా. ఖాదర్ వలికి జాయింట్ కలెక్టర్ అందజేసి శాలువతో సత్కరించారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం

# పగడ్బందీగా అమలు చేయాలి

**పిల్లలందరూ 100% ఇష్టపడి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మధ్యాహ్న బడి భోజన పథకంపై సంబంధిత అధికారులతో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లలందరూ ఇష్టపడి 100% భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు చేయాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.కొన్నిచోట్ల విద్యార్థులు భోజనం చేయకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారని అలా కాకుండా ప్రతి విద్యార్థి భోజనం చేసేటట్లుగా చూడాలన్నారు. కోడిగుడ్లు సకాలంలో పాఠశాలలకు సరఫరా చేసేటట్లు చూడాలని గుడ్లు సరఫరాలో సమస్యలు లేకుండా డ్యామేజ్ ఉన్న, అన్సైజ్ గుడ్లను వెనక్కి పంపించాలన్నారు. విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం నుండి శనివారం వరకు మెనూలో పెట్టే వివిధ ఆహార పదార్థాలపై జాయింట్ కలెక్టర్ కూలంకషంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఎంఈఓ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు

# కఠిన చర్యలు తీసుకోండి

**జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకుంటే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ఇందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధ్యక్షతన నిర్వహించిన రహదారి భద్రతా సమావేశంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఎఎస్పీ యుగంధర్ బాబు, డీఎస్పీ ప్రమోద్ కుమార్, డిటిసి శివారెడ్డి, ఎన్హెచ్ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల తగ్గింపులో ప్రజల్లో అవగాహన కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. గత సమావేశంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని నాలుగు సర్వీస్ రోడ్ల వద్ద ఎంట్రీ%–%ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. చాపిరేవుల, కోవెలకుంట్ల ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే బోర్డులు ఏర్పాటు చేయగా, మిగతా రెండు ప్రాంతాల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని ఎన్హెచ్%–%40 అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని శాఖలకు ఆయన సూచించారు. శాంతిరాం ఆసుపత్రి సమీపంలో రహదారిపై రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసి, అవసరమైన లైటింగ్ పెంచాలని ఆదేశించగా, 10 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఎన్హెచ్ అధికారులు తెలిపారు. ఎన్హెచ్%–%44 మార్గంలో డోన్ మండలం, దొరపల్లి గ్రామం వద్ద మెరుగైన విద్యుత్ సదుపాయాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ఇందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు వివరించారు. బ్రాహ్మణకొట్కూరు ప్రాంతంలో ఎన్హెచ్%–%340సి రహదారి కారణంగా రైతులు సాగు భూములకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రజా పరిష్కార వేదికకు అర్జీలు వచ్చినందున వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రహదారులపై తిరుగుతున్న పాడిపశువులను తొలగించేందుకు పోలీసు శాఖ సహకారంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, రహదారి నిర్మాణ సమయంలో గ్రామాల ఇరువైపుల ప్రజల రాకపోకలకు అనుకూలంగా అండర్‌పాసులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న సర్వీస్ రోడ్లను తక్షణం పునరుద్ధరించాలని ఎన్హెచ్ అధికారులను కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మహిళా సాధికారత దిశగా ముందుకు.

## మహిళలని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

### ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి. -మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్)**
శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు.మెదక్ జిల్లాకు సంబంధించి 30 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.
చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది.
ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడు గుంట గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఈ రోజు నేరేడిగుంట గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖా మంత్రివర్యుల ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరిట ఇందిరా మహిళా శక్తి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధినేత గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న సర్కార్ మహిళలకు మరియు అక్కా చెల్లెళ్లకు మహిళా స్వయం సహాయక సంఘాలకు నాన్యతమైన చీరలను అందించడం జరిగింది.మాజీ ఎంపీటీసీ మిద్దెల రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి అనే నమ్మకం తో కోటి మంది అన్ని వర్గాల మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు ఒక్కో మహిళా సంఘాల గ్రూపులకు (అంటే 60 గ్రూపులు) 15000 వేల ఋణాలను (గ్రూపులకు) మంజూరు చేయడం జరిగింది. డిసెంబర్ లో ప్రతీ ఇంటి కోడళ్ళకు ప్రతీ నెల 2500 రూపాయలను పెన్షన్ రూపంలో వుండేలా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన మహిళాసాధికారత కు మరింత మెరుగైన సేవలను అందించాలనే దృఢసంకల్పం తో ముందుకు తీసుకొస్తున్నారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివరాజ్ గారు మిద్దెల రాజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాల్ రెడ్డి, సంగన్న, బేగరి మణి , వారధి శరణప్ప, బ్రాహ్మణపల్లి శివశంకర్ డప్పు క్రిష్ణ మరియు మంగలి నాగేష్ మరియు జిల్లా విజిలెన్స్ మానీటరింగ్ కమిటీ మెంబర్ బహుజన ప్రసాద్ మరియు మహిళా సంఘాల వివోఏ లు సునీత, అశోక్ మరియు మహిళ సంఘాల ఆడపడుచులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో నర్సాపూర్ లోని ఇసుక బజార్ రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలి -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
నర్సాపూర్ నియోజకవర్గంలో ఇసుక బజార్ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు ఇసుక రవాణా, నిల్వలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు ఇసుక కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు కావాలని సూచించారు. ఆన్‌లైన్ అనుమతుల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణా తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకం, రవాణాలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఏఈ ఆఫీసుకు

# అటెండర్ లేక అవస్థలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 25( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ మండలం జోగుపేట పట్టణంలో గల పంచాయతీరాజ్ ఏఈ ఆఫీసుకు అటెండర్ లేక స్టాఫ్ సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని సిబ్బంది వివరాల మేరకు అధికారులు బయటి ఫీల్డ్ మీదికి వెళ్ళినప్పుడు ఆఫీసుకు వచ్చే ప్రజలకు సమాచారం ఇవ్వడానికి కూడా ఎవరు లేని సందర్భాన్ని ఎలాంటి సమాచారం లేకుండానే వెనుతిరిగిపోతున్న ప్రజలు మరి దీనికి ఉన్నత అధికారుల నిర్లక్ష్యమా లేక సమాచారాన్ని అధికారుల దృష్టికి చేరవేయకనా అనే ఆలోచనలో పై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పంచాయతీరాజ్ ఏఈ ఆఫీస్ కు వెంటనే అటెండర్ ను నియమిస్తూ సిబ్బంది కొరతను తీర్చాలని స్థానిక పంచాయతీరాజ్ ఏఈ ఆఫీస్ సిబ్బంది కోరుకుంటున్నరు




# ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

## మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యం -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.
మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ రైతు వేదికలో వడ్డీ లేని రుణాలకు వడ్డీ రాయితీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఉందన్నారు. మహిళా ఆర్థిక స్వావలంబన ప్రధాన లక్ష్యమన్నారు.జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్లు రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా అందించామన్నారు.90 కోట్ల రూపాయలు ఇందిరా మహిళా శక్తి యూనిట్ల కోసం ఖర్చు చేశామన్నారు.
వడ్డీ లేని రుణాలకు వడ్డీ రాయితీ కోసం జిల్లాకు 8 కోట్ల 80 లక్షల రూపాయలను మహిళల అకౌంట్లో ఈరోజే జమ చేయడం జరుగుతుందన్నారు .
500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీకి 13 కోట్ల రూపాయలను లక్ష 26 వేల కుటుంబాలకు అందించామన్నారు.
1,27 లక్షల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.
వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరిపి 329 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. సన్నాలకు 11 కోట్ల రూపాయలు బోనస్ గా అందించడం జరిగిందన్నారు. నూతనంగా 22,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు.
జిల్లాలో లక్ష 17వేల కుటుంబాలకు సన్న బియ్యం ద్వారా బియ్యం అందిస్తున్నట్లు వివరించారు.
జిల్లాలో 4,900 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు.
జిల్లాలో 9,000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించమని, మహాలక్ష్మి ద్వారా మహిళకు ఉచిత ప్రయాణం , గృహజ్యోతి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాను మహిళల అందించి వారిని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 3,986మంది మహిళలకు రెండు కోట్ల 86 లక్షలు అందించడం మంచి విషయం అన్నారు. పంపిణీ అనేది కొంచెం ఆలస్యం అయిందన్నారు.
మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను 20 లక్షల వరకు ఇవ్వాలని సూచించారు. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మహిళలకు అందిస్తే ఆర్థికంగా బలపడతారన్నారు.అమ్మాయిలకు 18 సంవత్సరాల వచ్చిన తర్వాత పెళ్లి చేయాలని, పెళ్లి రిజిస్ట్రేషన్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య,గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మా పనులకు మీ ఫోటోలా

### ఒక్క రూపాయి నిధులు తేకున్నా పదే పదే అవే అపద్దాలు

### మభ్యపెట్టే మాటలు పక్కన పెట్టి వాస్తవాలు మాట్లాడు

### ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై మేయర్ మహమ్మద్ వసీం విమర్శలు



**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం నగర అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు తీసుకురాకున్నా, మా పాలక వర్గం నిధులతో చేపట్టే పనులకు భూమి పూజ పేరిట మీ ఫోటోలు వేసుకోవడం ఏమిటని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో నగర మేయర్ మహమ్మద్ వసీం మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏ కార్యక్రమంకు వెళ్లినా వైసీపీ ప్రభుత్వం లో నగరంలో అభివృద్ధి జరగలేదని, వైఎస్ఆర్సీపి నాయకుల మీద బురద జల్లడం, వైఎస్ఆర్సీపి హయాంలో అవినీతి జరిగిందని పదే పదే అవే అపద్ధాలు చెపుతున్నారని అన్నారు.అవగాహన చేసుకుని మాట్లాడాలని అనేకసార్లు చెప్పినా, పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో, నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో, నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో 50 డివిజన్ల పరిధిలో రూ.1045 కోట్లతో జరిగిన అభివృద్ధి పనుల నివేదికలు కూడా అందించినా, ఎమ్మెల్యే దగ్గుపాటి అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.
నా ఒక్క డివిజన్‌లోనే రూ.2.40 కోట్లు అభివృద్ధి చేశా తెలుసా నీకు? మేయర్ డివిజన్‌లో అభివృద్ధి జరగలేదంటున్నారని, నా 38వ డివిజన్ పరిధిలో రూ.2.40 కోట్ల పనులు జరిగాయని కనీసం తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ప్రస్తుతం ఇంకా నేను ఆమోదించిన పనుల్లో టెండర్ పూర్తి అయి సంవత్సరం దాటినా రూ.1.46 కోట్ల పనులు ఉన్నాయని, ఇంకా అవి ప్రారంభం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా పాలక వర్గం రూ.38.27 కోట్లతో 342 పనులను ఆమోదిస్తే, మీ కార్యాలయంలో "కమిట్‌మెంట్ అయితేనే పనులు చేయాలి" అన్న బెదిరింపులతో ఇప్పటివరకు కేవలం రూ.9 కోట్లు పనులు మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు. అనేక పనులు టెండర్లు పూర్తి అయినా, మీ కమిషన్ కండిషన్ల వల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేని పరిస్థితి మీరు కల్పించారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేదాకా 18 నెలల కాలంలో 18 భూమి పూజ కార్యక్రమాలు చేసి, కేవలం 6 పనులు మాత్రమే పూర్తి చేశారు. అందులో ఎన్‌క్యాప్‌లకు సంబంధించినవే రెండు పనులు ఉన్నాయని అన్నారు. మీరు ప్రతిపాదించిన పనులు కూడా ప్రజల కోసం తాము ఆమోదిస్తుంటే, మీరేమో అధికారులను మేయర్ చాంబర్కి పోకూడదని, మేయర్ చెప్పిన పనులు చేయకూడదంటూ హుకుం జారీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల కాలంలో నగరపాలక ఆధ్వర్యంలో మేము ఆమోదించిన పనులు తప్ప, మీరు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గ్రాంటు గాని, ఎంపీ ఫండ్స్ గాని, స్పెషల్ గ్రాంటు గాని కనీసం ఒక్క రూపాయి తెచ్చారా? సమాధానం చెప్పాలని నిలదీశారు.
కేవలం మా పార్టీలో నుంచి మీ పార్టీలోకి చేరిన కొందరు కార్పొరేటర్లకు, మీకు సహకరిస్తున్న కొంతమందికే పనులు అప్పగించి పనులు చేయిస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరంలో అభివృద్ధి జరిగితే, 18 నెలల కూటమి పాలనలో నగర అభివృద్ధి తిరోగమనంలో ఉందని విమర్శించారు.అదేవిధంగా నగర పాలక సంస్థలో అవినీతి, మీ హయాంలో టౌన్ ప్లానింగ్ తోపాటు సీ బిల్లుల పేరిట దోపిడీ జరుగుతోందని పత్రికలలో ప్రముఖంగా వస్తున్న వార్తలే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గాలి మాటలు, అవాస్తవాలు, ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకుని, చేతనైతే నగర అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి వాస్తవాలు మాట్లాడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్, కమల్ భూషణ్, శ్రీనివాసులు, నాయకులు కుళ్ళాయి స్వామి, రామచంద్ర, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత

**మల్లాపూర్ నవంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
గ్రామ పంచాయతీ కార్యదర్శికి, గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, మండల అధికారులు వచ్చేదాకా కూడా ఆగకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాకుండా ఒక వ్యక్తికి సంబంధించిన ఇంటిలో ఇందిరమ్మ చీరలు కేవలం ఒక పార్టీకి చెందిన వారికే పంపిణీ చేయడం వివాదానికి కారణం అయింది. మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా సంఘం భవనం, గ్రామపంచాయతీ కార్యాలయం లాంటి ప్రభుత్వ ప్రదేశాల్లో కాకుండా, స్థానికంగా ఒక వ్యక్తికి సంబంధించిన ఇంట్లో చీరలు పంపిణీ చేస్తున్నారని తెలియడంతో గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలి రావడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమకు నచ్చిన వారికే చీరలు అందజేస్తూ మిగతా వారిపట్ల వివక్ష చూపుతున్నారని కొందరు మహిళలు ఆరోపించారు. ఈ సంఘటన మీద గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు. సి.సి శ్రీనివాస్,






ఎ.పి.యం శంకర్ మరికొంతమంది అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా ప్రైవేట్ వ్యక్తికి సంబంధించిన ఇంట్లో చీరల పంపిణీ అడ్డుకోకపోవడం గమనార్హం. ఈ అనధికార కార్యక్రమంలో గ్రామ జి.పి.వో కూడా పాల్గొనటం విడ్డూరం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల ఎంపీడీఓ శ్రీకాంత్ రేగుంట గ్రామానికి చేరుకున్నారు. ఎంపీడీఓ గ్రామానికి రాగానే ఆగ్రహించిన మహిళలు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ భవనంలో ఆయనను ముట్టడిస్తూ చీరల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత సముదాయించిన మహిళలు వినకపోవడంతో ఎంపీడీవో ఎవరిని ఏమి అనకుండా, అక్కడకు వచ్చిన పాత్రికేయులతో మాట్లాడకుండా నిశ్శబ్దంగా వెళ్ళిపోవడంతో వివాదం కాస్త చిలికి చిలికి గాలివానగా మారింది. యంపిడివో వెళ్లిపోయిన తర్వాత కూడా చీరల పంపిణీ యధావిధిగా అదే ఇంటి షట్టర్ రూంలో జరగడం గమనార్హం. ఈ ఆందోళన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు నిమ్మల భూమరెడ్డి, కుందేళ్ల నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ మండ మల్లారెడ్డి, కలసాని రాజన్న, సురకంటి శ్రీనివాస్, గనవేని మల్లేష్, కాటిపల్లి నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగ గంగరాజం యాదవ్





**మల్లాపూర్ నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన వి.డి.సి చైర్మన్ సంగ గంగరాజం యాదవ్ ను జువ్వాడి నర్సింగరావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు సుమారు యాభై మంది యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగరాజం యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ గౌడ్




**రాయికల్ పట్టణం నవంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఎన్నికలు జగిత్యాల జిల్లా రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర యందు జరిగాయిఈ ఎన్నికల్లో రాయికల్ మండల శాఖ నూతన అధ్యక్షులుగా గుర్రం సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పుర్రె రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల పరిశీలకులుగా చెరుకు మహేశ్వర శర్మ భీమనాతి లక్ష్మయ్య లు వ్యవహరించారుఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బట్టు కిరణ్ వేముల మధు కొండూరి రజినీకాంత్, జయ దేవ వర్మ, జితేందర్ రెడ్డి ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు ప్రభుత్వం నుంచి రావలసిన ఐదు డిఎ లు మరియు పి ఆర్ సి ని ప్రభుత్వం త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# కాడా కార్యాలయం ముట్టడి ని అడ్డుకున్న పోలీసులు

## జిల్లా వీ ఆర్ ఏ సంఘం మరియు సీఐటీయూ నాయకుల అరెస్ట్ -తీవ్రంగా ఖండించిన నాయకులు






**యాలాల..నవంబర్ 25. (రిపబ్లిక్ న్యూస్)**...వికారాబాద్ జిల్లా కోడంగల్ కాడా కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన సీఐటీయూ మరియు వీఆర్ఏ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు. జీ. ఓ. సంఖ్య 81 మరియు 85 ప్రకారం మిగిలిన 3797మంది వీఆర్ఏ లను 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ ల వారసుల కు ఉద్యోగాలు కల్పించాలని వికారాబాద్ జిల్లా వీఆర్ఏ జేఏసీ మరియు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కోడంగల్ పట్టణం కాడా కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన వీఆర్ఏ జేఏసీ మరియు సీఐటీయూ నాయకులను పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టును తీవ్రంగా ఖండించిన వీఆర్ఏ జేఏసీ మరియు సీఐటీయూ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలనుండి తాము తమ ఉద్యోగాల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని అలాగే శాంతి యుతంగా నిరసన తెలుపుతూ ఉంటే అరెస్ట్ చేయడం తగదని అన్నారు. అనంతరం కొంత మంది వీ. ఆర్. ఏ. లను మాత్రమే కార్యాలయం లోనికి అనుమతించినారు. ఈ సందర్భంగా వారు కార్యాలయం లో అందుబాటులో ఉన్న అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వీఆర్ఏ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్, యాలాల మండల వీఆర్ఏ ల సంఘం అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ మరియు వివిధ మండల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

# కోతికి దాహనాసంస్కరలు చేసినా చెర్ల కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అల్లా కొండ సుదర్శన్





**రాయికల్ పట్టణం, నవంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాలజిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామ చివరనా చెట్టుపై వైర్లలో చిక్కుకొని వానరుడు కోతి చనిపోయింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ అల్లాకొండ సుదర్శన్ చూసి ఇట్టి వానరుణ్ణి చెట్టుపై నుంచి గ్రామస్థులు దించి మనిషిని ఏ విధంగా సమాధి చేస్తారో ఆ వానరన్ని సంబంధించిన గ్రామ పంచాయతీ సిబ్బంది అయిన నరసయ్యను బెల్లల రాజేందర్ను తీసుకువెళ్లి ఖర్చులు అన్నీ తానే భరించి వానరుణ్ణి పూడ్చిపెట్టారు మానవునికి ఏ విధంగా చేస్తాము ఆ విధంగా మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్ చేసి తన మానవత్వాన్ని చాటు కున్నాడు ఈ రోజుల్లో జగిత్యాల జిల్లాలో వానరుల ఎక్కువగా ఉన్న చనిపోయిన వాటిని మాత్రం పూడ్చి పెట్టాలని అది స్వయానా హనుమంతునిగా మనకు దర్శనిస్తాదని అల్లాకొండ సుదర్శన్ అన్నారు ఈ సమాధి చేయడానికి కొండాపూర్ గ్రామ ప్రజలకు కూడా పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశం

## "మెగా జాబ్ మేళా -2025". సద్వినియోగం చేసుకోవాలి -ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా యువతలో నిరుద్యోగ సమస్యలను తగ్గించేందుకు, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా %-% 2025" నిర్వహించడం జరుగుతుంది అని. ఈ మేళాలో వివిధ కంపెనీల నుంచి 1000కి పైగా ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయనీ. ఐటీ, టెక్నికల్, పారిశ్రామిక, డెలివరీ, సేల్స్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు ఉన్నాయని. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు చేస్తుందని ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా మంత్రివర్యులు శ్రీధర్ బాబు పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొంటారని ఆయన అన్నారు యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ భారీ ఉద్యోగ మేళా ఘనంగా ప్రారంభంకానుందని ,1000ం ఉద్యోగావకాశాలనుప్రతి నిరుద్యోగి తప్పకుండా పాల్గొని ఉద్యోగం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని. ఇది కేవలం జాబ్ మేళా కాదు%ొ% ప్రతీ యువతి%-%యువకుడి జీవితంలో కొత్త ఆశ! అన్నారు. తేదీ: 28-11-2025 (శుక్రవారం)సమయం: ఉదయం 10:00 గంటలకు, వేదిక: బ్రైటన్ స్కిల్స్ ఇన్స్టిట్యూట్, సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనం, శాంతినగర్, పెద్దపల్లి నందు జరుగుతయాని మరిన్ని వివరాలకు 9348006665, 7601045276 ఈ నెంబర్లను సంప్రదించాలని ఈ మేళా కు హాజరయ్యే యువతీ యువకులు%Resume / Bio-data%,విద్యార్హత సర్టిఫికెట్లు,ఆధార్,%PAN%,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ కొమురయ్య, ట్రస్టీలు సందనవేని రాజేందర్ యాదవ్, ధారబోయిన నరసింహ యాదవ్, సల్పాల సుమలత, బత్తిని లక్ష్మణ యాదవ్, మల్లెత్తుల నాగరాజ్ యాదవ్, కావటి రాజు యాదవ్, ఎలుక కొమురయ్య యాదవ్, గుండబోయిన ఓదెలు యాదవ్. తువ్వ సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అల్లిపూర్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ 15 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన



**రాయికల్ పట్టణం నవంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్
అంతకుముందు గ్రామంలో డా.బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి గిర్ధవార్ బద్ది దేవాదాస్ పిఏసిఎస్ చైర్మన్ రాజలింగం నాయకులు బోర్నాపెల్లి కోల శ్రీనివాస్ రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ ముఖీద్ వేణు సతీష్ శివ జగదీష్ ప్రశాంత్ రాజేందర్ గణపతి గంగారం మండల జిల్లా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

**కర్నూలు ప్రతినిధి, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలనీ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నగర కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మనువాద పాసిస్ట్ నిరంకుశ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట అడవులలోని అపార ఖనిజసంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు మావోయిస్టులను వారికి అండగా నిలిచిన ఆదివాసులను మట్టు పెడుతూ బూటకపు ఎన్కౌంటర్ల పేరిట రాజ్యమే వారిని హత్య చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ బూటకమని మావోయిస్టులను అరెస్టు చేసి నానా హింసల కు గురిచేసి వారిని మారేడుమిల్లి అడవుల్లో కాల్చి చంపారని కేంద్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. తక్షణమే ఆపరేషన్ కగారును నిలిపివేయాలని బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించి ఎన్కౌంటర్లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అందులో




భాగంగా అడవుల నుండి ఆదివాసీలను నిర్వాసితులు చేసే పనులను నిలిపివేయాలని, పోలీసుల అదుపులో ఉన్నట్లు భావిస్తున్న మావోయిస్టు కేంద్ర నాయకులు తిప్పిరి తిరుపతిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ నాయకులు శేషపాణి, బహుజన అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు జేవి కృష్ణయ్య, నాయకులు అనీఫ్, భాస్కర్, జోలపురం రాజు,రమణ, తిరుపాల్, సురేష్ నాయక్, మౌలాబి, తిమ్మన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్ కౌంటర్ లతో నక్సలైట్ల హత్య

**బిజెపి ప్రభుత్వం నక్సలైట్ల పై ఊచకోతను ఆపాలి -దండకారణ్యం నుంచి పోలీసులు ఉపసంహరించుకోవాలి**

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి -సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్**






**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుమీద నక్సలైట్లను హత్యలు చేసి మరణ హెూమాన్ని సృష్టిస్తున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల భవనంలో ఆపరేషన్ కగార్ ఆపాలి, బూటకపు ఎన్కౌంటర్లను ఖండించండి అని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఓ పి డి ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సి.నాగరాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, దళిత విముక్తి కన్వీనర్ పెద్దన్న, మానవ హక్కుల వేదిక శశాంక్ మౌళి, ఓపిడిఆర్ సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్, సి ఎల్ సి షామీర్, ఓ పి డి ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర నారాయణప్ప, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన,రాయలసీమ విద్యావంతుల వేదిక వెంకటేష్ లు పాల్గొన్నారు.

### విప్లవకారులను ఏకపక్షంగా అంతం చేయదలచుకున్నారా?

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ హత్య చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఏకపక్షంగా వ్యవహరించి కాల్పులు జరిపి హత్య చేసి ఎన్కౌంటర్లలో చనిపోయారని పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారన్నారు. విప్లవకారులను ఏకపక్షంగా అంతం చేయదలచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఉద్యమాలయితే గిరిజన ప్రాంత ప్రజల కోసం చేయదలుచుకున్నారో ఆ ఉద్యమాల్ని అణిచివేయాలని చూస్తున్నారన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ కగార్ పేరిట విప్లవోద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారని, కొన ఊపిరితో ఉన్న విప్లవ పార్టీ మావోయిస్టులు చర్చలకు వస్తున్నా కూడా కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చలకు సిద్ధమవటం లేదో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. బలగాలను ఉపసంహరించి ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపేయాలన్నారు. నక్సలైట్లు చేస్తున్న ఉద్యమం సాయిధ పోరాటం సరైంది కాదని వివరించాలని కోరారు. విప్లవోద్యమకారులుగా ఉన్న నక్సలైట్లు ఆయుధాలను విడిచిపెట్టడానికి పునరాలోచించుకోవడానికి అవకాశం ఇవ్వాలన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని తుది ముట్టించాలని లక్ష్యం తోటి, ప్రభుత్వమే కక్ష తోటి ఉద్యమాల మీద, గిరిజన సమాజం మీద దాడులు చేస్తున్నారని, దీనిని ప్రజా సంఘాల నాయకులుగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపెయ్యాలి, పోలీసులను దండకారణ్యం నుంచి ఉపసంహరించుకోవాలన్నారు. మావోయిస్టులకు ప్రశాంత వాతావరణం కల్పించి శాంతి చర్చలు జరపాలని కోరారు. ప్రజాస్వామిక డిమాండ్స్ ఏవైతే ఉన్నాయో దండకారణంలో ఉన్న సంపాదనంతా విదేశీ కంపెనీలకు దోచిపెడు తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా గిరిజన ప్రాంత ప్రజలు ఉద్యమిస్తున్నారని, గిరిజనులు చేస్తున్న ఉద్యమానికి మనమంతా సంఘీభావంగా నిలబడాలన్నారు. దేశ సంపద అంతా భారత దేశ ప్రజలకే చెందాలన్నారు. విదేశీ కంపెనీలు వచ్చి ఖనిజ సంపదను వెలికి తీసి దోచుకుపోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అదే నినాదం ప్రజాస్వామిక నినాదమని తెలియజేశారు. విదేశీ కంపెనీలు ఒప్పందాలను రద్దు చేసుకోవాలన్నారు. గిరిజన సమాజం మీద విధ్వంసం చేస్తున్న పరిస్థితిని ఆపాలన్నారు. గిరిజన సమాజాన్ని కాపాడాలని, గిరిజన ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అదేవిధంగా ఢిల్లీలో నిరసన తెలిపిన 22 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి కేసులు బనాయించారన్నారు. వెంటనే విద్యార్థులను విడుదల చేయాలని, కేసులను ఉపసంహరించుకోవాలన్నారు.

### మీడియా ముఖంగా లొంగిపో "బిడ్డా" హిడ్మా తల్లి సందేశం

విజయవాడలో అరెస్టు చేసిన కొంతమంది నక్సలైట్లను వెంటనే కోర్టుకు హాజరు పరచాలన్నారు. దేశంలో రాజ్యాంగబద్ధంగా చట్ట ప్రకారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచాలన్నారు. అరెస్టు చేసిన నక్సలైట్లను తుది ముట్టించే దిశగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చత్తీస్ ఘడ్ హెూమ్ మినిస్టర్ సహాయ మంత్రి హిడ్మా ఇంటికెళ్లి తల్లిని సందర్శించి మీ వాడికి భద్రత కల్పిస్తాం లొంగిపొమ్మని ప్రాధేయపడడంతో... హిడ్మా తల్లి మీడియా ముఖంగా లొంగిపో "బిడ్డా" అని సందేశం ఇచ్చిందన్నారు. బిడ్డా మీరు విప్లవ పోరాటాన్ని ఆపాలని ప్రాధేయపడింది. హెడ్మా పోలీసుల అదుపులోకి వచ్చిన తర్వాత భద్రత కల్పించకుండా మాట నిలబెట్టుకోకుండా కుట్ర పన్ని విప్లవోద్యమాన్ని అణిచివేయాలనే దుర్మార్గమైన ఆలోచన దాగి ఉందన్నారు. విప్లవోద్యమాన్ని అణచివేయాలనే చర్యల్ని వ్యతిరేకించాలన్నారు. విప్లవోద్యమానికి ప్రజలంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వాదులు, కమ్యూనిస్టు పార్టీలు ఏకమై భారత దేశంలో బిజెపి కొనసాగిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా మనం పోరాడదామని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్**



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)** సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాల యందు మౌలిక వసతులు కల్పించాలని. టీచింగ్ పోస్టులు ఖాళీలను భర్తీ చేయాలని అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బంగి ఓబులపతి అప్ప టీం జిల్లా అధ్యక్షులు, నగేష్ మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామాంజనేయులు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్లు. వంట మనుషులు, ఇతర సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. గురుకుల పాఠశాల యందు హాస్టల్ వార్డెన్ రెగ్యులర్ పోస్టును నియమించాలని, ప్రతి హాస్టల్కు మెయింటెనెన్స్ ఖర్చులకు నిధులు మంజూరు చేయాలన్నారు. కొత్త రేట్లు ప్రకారం మెను చార్జీలు పెంచాలని, మొలక లేడు గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం మెరుగైన మౌలిక వసతులు కల్పించి వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మంత్రి స్పందిస్తూ వారం రోజుల్లోపు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలి

**ఆర్థిక మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** వెలగపూడి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతు లకు తక్షణ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ అంశాన్ని ఆమె ప్రస్తావించారు. తమ నియోజక వర్గానికి 'వెన్నెముక'లా నిలిచిన ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 17 వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు సాగునీరు పొందుతున్నాయని సౌమ్య పేర్కొన్నారు. ప్రస్తుతం పథకం మరమ్మతులు అత్యవసరమయ్యాయని, వెంటనే నిధులు కేటాయిస్తే రైతులు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్య తీరి ప్రాంత వ్యవసాయాభివృద్ధికి ఉత్సాహం కలుగుతుందని ఆమె వివరించారు. తమ వినతిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నందిగామ నియోజకవర్గ రహదారుల అభివృద్ధి కోసం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తో ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భేటీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**మంగళవారం నాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రహదారుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని శివనాథ్ (చిన్ని) మరియు జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ కూడా పాల్గొన్నారు. స్వీకరించిన వినతిలో, సౌమ్య నందిగామ నియోజకవర్గంలో ప్రస్తుత రహదారుల, వంతెనల పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుసంధాన మార్గాల మరమ్మతులు, శిథిలావస్థలో ఉన్న ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యం అందించడానికి తక్షణమే ఈ అభివృద్ధి పనులు ప్రారంభించాలి అని సౌమ్య సూచించారు. దీనిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నరసింహారావుపాలెంలో మాజీ ఎమ్మెల్యే మొండితోక ఆశీర్వాదం





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు నవంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామం లోని పార్టీ నాయకుడు పచ్చల కోటేశ్వరరావు నివాసంలో వారి కుమార్తె వివాహానికి ముందుగా నిర్వహించిన కార్యక్రమం గురువారం శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.పెళ్లికుమార్తెకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మొండితోక, కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,సానుభూతిపరులు పాల్గొన్నారు.

# వారసత్వ కట్టడాలను కాపాడుకోవడం మన బాధ్యత





## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలందరి భాగస్వామ్యంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు పురావస్తు ప్రదర్శన శాలలో పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురము, లేడీస్ క్లబ్, ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ వారసత్వ వారోత్సవాలు–2025 ఘనంగా ముగియగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఈనెల 19వతేదీ నుంచి ఈరోజు వరకు నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురం, లేడీస్ క్లబ్, ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇంటాక్ సంస్థ, డిస్కవర్, లేడీస్ క్లబ్, ఇన్నర్ వీల్ లాంటి సంస్థలు వారసత్వ కట్టడాల పరిరక్షణకు ముందుకు వచ్చి వాటిని కాపాడుకోవడమేకాక, వాటిని ప్రమోట్ చేసే బాధ్యతను తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నెలకొకమారు ఏదో ఒక చోట చేస్తుండాలని, అలాంటప్పుడే పిల్లలకు మరియు ప్రజలకు మన సంస్కృతి, వారసత్వం గురించి అవగాహన వస్తుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిల్పారామం, ఆర్కియాలజీ మ్యూజియం, తదితర వాటికి పిల్లలను తీసుకువెళ్లాలన్నారు. సహజ వాతావరణం ఉండే కార్యక్రమాల్లో పాల్గొనాలని, ప్రపంచ వారసత్వ వారోత్సవాలను విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు.

### మానవ మనుగడలో చెట్ల పాత్ర ముఖ్యం

ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ సహాయ సంచాలకులు స్వామి నాయక్ మాట్లాడుతూ వారోత్సవాలు విజయవంతముగా ముగియడం జరిగిందని, మొదటి రోజున హెరిటేజ్ వాక్ మొదలుకొని, నాణేములు మరియు స్టాంప్స్ ప్రదర్శన, పద్య పఠనం, మానవ మనుగడలో చెట్ల పాత్ర సంప్రదాయ వంటలు వంటి కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు.

### సహజ వనరులను కాపాడుకోవాలి

రామకుమార్ ఇంటాక్ వారు మాట్లాడుతూ భావితరాల వారికోసం, మన వారసత్వమును పరిరక్షించాలసిన ఆవశ్యకతను గురించి వివరిస్తూ, స్పష్టమైన సాంప్రదాయాలను మాత్రమేకాక సహజ వనరులను మనము కాపాడుకోవాలని భాధ్యత మనందరి మీదా వుందని తెలిపారు.

### జిల్లా జైలు పునరుద్ధరణ

అనిల్ కుమార్, డిస్కవర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో చారిత్రిక ప్రాధాన్యత పొందిన కట్టడాలను, ప్రదేశాలను మనమందరము పరిరక్షించాలని తెలిపారు. దాదాపుగా 140 సంవత్సరాల చరిత్ర కలిగిన జిల్లా జైలు పునరుద్ధరణ చేయడము, ఈ విషయములో జిల్లా కలెక్టర్ శీఘ్ర స్పందన తనకు మరింత ప్రోత్సాహం కలిగించిందని తెలియజేసారు.

### వారసత్వాన్ని మనం కాపాడుకుందాం

లేడీస్ క్లబ్ సెక్రటరీ పద్మ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు ఇచ్చిన వారసత్వాన్ని మనం కాపాడుకొని మన భవిష్యత్తు





తరాలకు కూడా అందించాలని పేర్కొన్నారు.

### మా ఊరి సంప్రదాయ వంటలు

జయంతి, ఇన్నర్ వీల్ క్లబ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో ఇన్నర్ వీల్ తరుపున మేము కూడా పాల్గొనడము ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, మా ఆధ్వర్యంలో మా ఊరి సంప్రదాయ వంటల కార్యక్రమమును నిర్వహించి తద్వారా మరుగునపడ్డ ప్రాచీన వంటకాలను నేటి తరానికి తెలియజేయడము తమకు గౌరవాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ కో కన్వీనర్ పీడతల కృష్ణమూర్తి , జిల్లా పర్యటకాధికారి జయకుమార్ బాబు, ఇంటాక్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, శ్రీ షిక్ రియాజుద్దీన్ అహమ్మద్, డాక సిగిలిరేవు రామాంజినేయులు, టి. వి. రెడ్డి,యాడికి సూర్యనారాయణ రెడ్డి, ఒంటెద్దు రామలింగారెడ్డి, అశోకవర్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

## కొట్టిపడేసిన హీరో రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

# హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

## సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్‌ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమయంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తోంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే.బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది. ఓల్డ్ సిటీ నుంచి మొదలైన అతని ప్రయాణం ఆస్కార్ స్థాయిని తాకింది.



# లంబాడీ లేడీగా మిల్కీబ్యూటీ!

మిల్కీబ్యూటీ తమన్నా ప్రయాణం బాలీవుడ్..టాలీవుడ్, కోలీవుడ్ లో దేదీప్య మానంగా సాగిపోతుంది. నటిగా, నర్తకిగా అన్ని రకాల అవకాశాలు అందుకుంటుంది. మూడు భాషల్లోనూ ఈ తరహా అవకాశాలతో సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ బిజీగా ఉండటం అన్నది తమన్నాకే చెల్లింది. హీరోయిన్ గా అవకాశాలు తగ్గినా? అమ్మడు ఎక్కడా నిరుత్సాహ పడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో? దర్శక, నిర్మాతలు కూడా ఆమె విషయంలో అంతే పాజిటివ్ గా ఉండటం కలిసొచ్చింది. వివాదం లేని నటిగా పేరుండటంతో అవకాశాల పరంగా చాలా మంది నిర్మాతలకు మంచి ఆప్షన్ గా మారింది. రేంజర్ తో తమన్నా రొమాన్స్: ప్రతి భావంతురాల్ని ప్రోత్సహించడంలో తప్పేముందని నవతరం దర్శకులు అమ్మడికి మంచి అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం తమిళ, హిందీ ప్రాజెక్ట్ లతో క్షణం తిరిక లేకుండా గడుపుతోంది. బాలీవుడ్ లో నాలుగు సినిమాలు..తమిళ్ లో ఓ చిత్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగణ్ హీరోగా నటిస్తోన్న %-%రేంజర్%-% చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైందనే ప్రచారం కొన్ని రోజులుగా జరుగుతోంది. తాజాగా అది నిజమేనని మేకర్స్ ధృవీకరించారు. యాక్షన్ అడ్వెంచర్ గా జగన్ శక్తి తెరకెక్కిస్తున్నారు. ఇందులో అజయ్ దేవగణ్ రేంజర్ పాత్రలో కనిపించనున్నాడు. ఆ రెండు పాత్రల తర్వాత: ఆయనకు జోడీగా తమన్నా? లంబాడీ యువతి పాత్రలో కనిపించనుందిట. అడవిలో సాహసాలు చేసే యువతిగా అమ్మడు కనిపించనుందని వినిపిస్తోంది. హీరో పాత్రకు ధీటుగా తమన్నా పాత్ర ఉంటుందని చిత్ర వర్గాల నుంచి లీకైంది. ఈ తరహా పాత్రను తమన్నా ఇంత వరకూ పోషించలేదు. ప్రియురాలిగా , కాలేజ్ స్టూడెంట్ గా ఎన్నో సినిమాల్లో నటించింది. %-%బాహుబలి%-% మొదటి భాగంలోనూ ఓ గూడేనాకి చెందిన యోధిరాలి పాత్రలో కనిపించింది. అవంతిక పాత్రలో ప్రేక్షకుల్ని అలరించింది. అటుపై %-%సైరా నరసింహారెడ్డి%-% చిత్రంలో నృత్య కళాకారిణి పాత్ర పోషించింది. ఈ రెండు పాత్రలు తమన్నా కెరీర్ కి ఎంతో ప్రత్యేకమైనవి. పాత్రల ఫరిది చిన్నదే అయినా? గొప్ప పాత్రలుగా నిలిచాయి. మళ్లీ ఆ తరహా పాత్రలు పోషించలేదు. తాజాగా %-%రేంజర్%-% లో లంబాడీ యువతి పాత్ర ఆమెకు సరికొత్త గుర్తింపును తెచ్చి పెట్టే అవకాశం ఉంది. అయితే ఈసినిమా రిలీజ్ కు మాత్రం ఏడాది సమయం పడుతుంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రం షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది డిసెంబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీంతో పాటు, తమన్నా మరో నాలుగు హిందీ సినిమాలు కూడా పూర్తి చేయాల్సి ఉంది.


# 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

## ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.


# 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలీజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

# ఆస్కార్ బరిలో 'మహావతార్ నరసింహ' చిత్రం

భారతీయ యానిమేషన్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ, విజువల్ వండర్‌గా తెరకెక్కిన 'మహావతార్ నరసింహ' చిత్రం అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్స్ 2026) బరిలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీకి అర్హత సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది. దర్శకుడు అశ్విన్ కుమార్ రూపొందించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న 35 మేటి చిత్రాలతో పాటు ఈ అరుదైన గౌరవాన్ని అందుకుంది.



భారతీయ పురాణ గాథలకు హాలీవుడ్ స్థాయి సాంకేతికతను జోడించి, క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మించి, హొంబలే ఫిల్మ్స్ సమర్పించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ బరిలో నిలవడం భారతీయ సినిమాకు, ముఖ్యంగా యానిమేషన్ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ రేసులో 'మహావతార్ నరసింహ'.. డిస్నీ వారి 'జూటోపియా 2', 'కే పాప్ డెమన్ హంటర్స్', జపాన్‌కు చెందిన 'డెమన్ స్లేయర్: కిమెత్సు నో యాబా %-% ఇన్ఫినిటీ కాజిల్', 'స్కార్లెట్' వంటి ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్ చిత్రాలతో పోటీపడనుంది.'మహావతార్ నరసింహ' దర్శకుడు అశ్విన్ కుమార్‌కు ఇది తొలి చిత్రం కావడం విశేషం. చిన్నతనం నుంచి హాలీవుడ్ యాక్షన్ చిత్రాలు, జపనీస్ యానిమే సిరీస్‌లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని ఆయన తెలిపారు. ది హాలీవుడ్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ, "'టెర్మినేటర్', 'జురాసిక్ పార్క్', 'అవతార్' వంటి హాలీవుడ్ చిత్రాలు, అలాగే మహాభారతం వంటి మన పురాణ గాథలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ స్ఫూర్తితోనే భారతీయ కథను అంతర్జాతీయ స్థాయిలో చెప్పాలనుకున్నాను. నేను యానిమేలకు పెద్ద అభిమానిని. నా బాల్య స్మృతులు, నేను చూసిన సినిమాల ప్రభావమే ఈ చిత్రం" అని వివరించారు.

98వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం 2026 మార్చి 15న జరగనుంది. ఈ కార్యక్రమం ఏబీసీ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా 35 చిత్రాలు పోటీ పడుతున్న ఈ కేటగిరీలో భారతీయ చిత్రం షార్ట్‌లిస్ట్ కావడం ఒక చారిత్రక మైలురాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో వీక్షకుల కోసం అందుబాటులో ఉంది. ఈ అద్భుతమైన విజయం భవిష్యత్తులో మరిన్ని భారతీయ యానిమేషన్ చిత్రాలకు అంతర్జాతీయ ద్వారాలు తెరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.